teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక



దేశ ప్రజలందరికీ తీన్మార్ దినపత్రిక
76 గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు....
- ఛీఫ్ ఎడిటర్

ములుగు | సంపుటి : 03 | సంచిక : 261 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 26 జనవరి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.




# నేటి నుంచి రైతు భరోసా

- అసలు సిసలు రైతులకే పథకం
- ఆశగా చూస్తున్న రైతాంగం




కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రకటించిన రైతుభరోసా పథకం సాయం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. నేటినుంచి పథకం మలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రైతు భరోసాలో భాగంగా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తర్వాత మాట మార్చి ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని ప్రకటించింది. రైతులకు పెట్టుబడి సాయాన్ని ఈ నెల 26 నుంచి అందజేస్తామని ప్రకటించిన ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.

### ఏసీబీ ఫార్ములా ఈ-రేస్ కేసు

# దర్యాప్తులో కీలక పరిణామం

**సంచలనంగా మారిన ఎఫ్ఈవోకు "ఏసీబీ" నోటీసుల జారీ**



ఏసీబీ దర్యాప్తు చేస్తున్న ఫార్ములా ఈ-రేస్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏసీబీ డిసెంబర్ 19న ఫార్ములా ఈ రేస్ కు సంబంధించిన కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముగ్గురిని నిందితులుగా చేర్చింది. ఏ1 గా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, ఏ2 గా ఐఏఎస్ అరవింద్ కుమార్, ఏ3 గా హెచ్ఎండీఏ అధికారి బిఎల్ ఎన్ రెడ్డి లను నిందితులుగా చేర్చింది.

హైదరాబాద్, జనవరి 25 (తీన్మార్ న్యూస్): కానీ ఈ కేసులో నిధులు వెళ్లిన ఎఫ్ఈవో సంస్థను నిందితుల జాబితాలో చేర్చలేదని గతంలో అనేకసార్లు బీఆర్ఎస్ న్యాయవాదులు కోర్టులో వాదించారు. వారితో పాటు మాజీ మంత్రి కేటీఆర్ సైతం అనేక సందర్భాల్లో ప్రెస్ మీట్ నిర్వహించిన తరుణంలో ఇదే అంశాన్ని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఎఫ్ఈవోకు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేయడం సంచలనంగా మారింది. అయితే ఎఫ్ఈవో ను నిందితుల జాబితాలో చేరుస్తారా లేదా సాక్షిగా పరిగణిస్తారా అనే విషయం

మిగతా 2 లో



## పరేడ్ గ్రౌండ్‌లో 76వ రిపబ్లిక్‌డే వేడుకలు

ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు

.. వివరాలు 2లో



## మారేడుబాక ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ ప్రకటన విడుదల

దామోదర్ మృతిని ఖండించిన మావోయిస్టు పార్టీ ఆయన క్షేమంగా ఉన్నారని స్పష్టం చేస్తూ ఒక లేఖ విడుదల

.. వివరాలు 2లో

# ఇందిరమ్మ పేరు పెడితే ప్రభుత్వం ఒక్క ఇల్లు ఇవ్వదు

**ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు పెడితేనే మంజూరు చేస్తాం**

ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై బండి సంజయ్ వ్యాఖ్యలు

ప్రధాని ఫొటో ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించిన బండి



తెలంగాణ బ్యూరో, జనవరి 25 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ పేరు పెడితే కేంద్ర ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వదని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు పెడితేనే

మిగతా 2 లో



## ఇందిరమ్మ ఇళ్ల పథకంపై బండి సంజయ్‌కి పీసీసీ ఛీఫ్ కౌంటర్

- బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి
- ప్రధానమంత్రిని గౌరవిస్తాం..
- త్యాగం ముందు మీరు, మీ మోదీ ఎంత
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పై పీసీసీ ఛీఫ్ ఫైర్

వివరాలు 2 లో..

# ప్రభుత్వానికి చేరిన అన్ ఎయిడెడ్ స్కూల్ ఫీజు రెగ్యులేటరీ బిల్లు

ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం నిర్ణయం వచ్చే బడ్జెట్ సెషన్‌లో చట్టం వచ్చే అవకాశం ఉంది విద్యా కమిషన్ సభ్యుడు వెల్లడి





## దేశవ్యాప్తంగా జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఈ సారి 942 మంది రక్షణ సిబ్బందికి శౌర్య పురస్కారాలు

# రాష్ట్ర ప్రజలకు కెసిఆర్ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు

తెలంగాణ బ్యూరో, జనవరి 25 (తీన్మార్ న్యూస్): పరాయి పాలనలో మగ్గిన భారతదేశానికి వెలకట్టలేని త్యాగాలతో సాధించుకున్న స్వేచ్ఛా స్వాతంత్ర్య ఫలాలు, దేశంలోని ప్రతి గడపకూ చేరిన నాడే రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను నెరవేర్చినవారం అవుతామని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామిక స్వయం పాలనను అమలులోకి తెచ్చి, భారతదేశాన్ని



# అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తాం

**ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

## రాష్ట్రంలో పథకాల ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం

నాలుగు పథకాలను లాంచనంగా ప్రారంభించనున్న సర్కార్






# రైతుల మరణ మృదంగం జరుగుతుంటే ప్రభుత్వం ఏంచేస్తున్నట్లు

- రైతులు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం
- అన్నం పెట్టే అన్నదాతకు సున్నం పెడుతున్నది సర్కార్
- రాష్ట్ర సర్కార్ పై ఆరోపణలతో మండిపడ్డ హరీష్ రావు

02



# నేటి నుంచి రైతు భరోసా

- అసలు సిసలు రైతులకే పథకం
- ఆశగా చూస్తున్న రైతాంగం



నిజామాబాద్, జనవరి 25 : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రకటించిన రైతుభరోసా పథకం సాయం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. నేటినుంచి పథకం మలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రైతు భరోసాలో భాగంగా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తర్వాత మాట మార్చి ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని ప్రకటించింది. రైతులకు పెట్టుబడి సాయాన్ని ఈ నెల 26 నుంచి అందజేస్తామని ప్రకటించిన ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను గుర్తించడానికి అధికారులు గ్రామాల్లో పర్యటించి సభల ద్వారా వివరాలు సేకరించారు. ఈనెల 20 వరకు భూముల గుర్తింపు పక్రియ నిర్వహించగా, 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామసభలు ఏర్పాటు చేసి అనర్హుల జాబితాను ప్రదర్శించారు. భూ భారతి పోర్టల్‌లో నమోదై ఉన్న వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు ఏడాదికి రూ.12 వేలు అందించనున్నారు. ఇండ్లు, కాలనీలుగా మారిన భూములు, లే అవుట్లు, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలు, గోదాములు, మైనింగ్‌కు ఉపయోగించేవి, రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుగుణంగా లేని భూములకు రైతు భరోసా వర్తించదు. వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను గుర్తించడానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గ్రామాలవారీగా భూముల గుర్తింపు పక్రియ చేపట్టారు. ప్రతి గ్రామ పట్టాదారు పాసు పుస్తకాల జాబితాతో పాటు విలేజ్, గూగుల్ మ్యాప్ సహాయంతో గ్రామాల్లో తహసీల్దార్, వ్యవసాయశాఖ అధికారులు గ్రామాల్లోని సర్వే నంబర్లను పరిశీలించి సాగులో లేని భూములను నిర్ధారించారు. ఇలా గుర్తించిన వాటిని గ్రామసభలో వినిపించి ఆమోదం తీసుకున్నారు. ల్గ÷తు భరోసా పథకం విషయంలో రైతులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం రూ.2 లక్షల రుణమాఫీ మాదిరి కాకుండా సాగు చేస్తున్న ప్రతి రైతుకు ఎన్ని ఎకరాలున్నా అందించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకంలో భాగంగా మొదట ఎకరాకు రూ.15 ఇస్తామంటుందని, నామ్‌కే వాస్తేగా కాకుండా అర్హులైన రైతులందరికీ ఈ సాయం అందించాలని అన్నదాతలు కోరుతున్నారు. ఇండ్లు, కాలనీలుగా మారిన భూములు, లే అవుట్లు, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలు, గోదాములు, మైనింగ్‌కు ఉపయోగించేవి, రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుగుణంగా లేని భూములకు భరోసా ఇవ్వమని ముందే తేల్చారు. ఈ క్రమంలో నేటినుంచి భరోసా పథకం అమల్లోకి రానుంది.

## అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తాం

హైదరాబాద్, జనవరి 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రేషన్‌కార్డులపై ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. అలాగే, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇలా నాలుగు పథకాలను నేడు లాంఛనంగా ప్రారంభించబోతున్నట్టు సీఎం తెలిపారు. తెలంగాణలో నేడు ప్రారంభించే నాలుగు పథకాలపై సీఎం రేవంత్ నేడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు, అధికారులు హాజరయ్యారు. ఈ సమీక్షలో రేవంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో పదేళ్లుగా గ్రామ సభలు లేకపోవడంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అర్హులందరికీ ఒకటి, రెండు రోజులు ఆలస్యం అయినా రేషన్ కార్డులు వస్తాయి. అధికారులు సమయస్ఫూర్తితో ప్రజలకు సమాధానం చెప్పాలి. చివరి లబ్దిదారుడి పేరు లిస్టులో చేర్చే వరకు ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుంది. రేపు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు నాలుగు పథకాలను లాంఛనంగా ప్రారంభించబోతున్నాం. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయండి. నాలుగు పథకాలకు ఒక్కో పథకానికి ఒక్కో అధికారి చొప్పున గ్రామానికి నలుగురు మండల స్థాయి అధికారులను నియమించాలి. ఫిబ్రవరి మొదటివారం నుంచి మార్చి 31లోగా రాష్ట్రంలోని మిగతా గ్రామాల్లో లబ్ధిదారులకు పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. మార్చి 31లోపు నాలుగు పథకాలు వంద శాతం అమలు జరిగేలా చూడాలి. నిజమైన లబ్ధిదారులకు ఒక్కరికి కూడా అన్యాయం జరగకూడదు. అనర్హులకు లబ్ధి చేకూరిస్తే అధికారులపై చర్యలు తప్పవు అంటూ హెచ్చరించారు.

## పద్మ అవార్డుల ఎంపిక జాబితా విడుదల

### గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్రం ప్రకటన




న్యూ ఢిల్లీ, జనవరి 25 (తీన్మార్ న్యూస్): వివిధ రంగాల్లో విశేష సేవలు అందించినవారిని కేంద్రం పద్మ అవార్డులకు ఎంపిక చేసింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ ప్రతిష్టాత్మక అవార్డులను ప్రకటించారు.

**పద్మశ్రీ అవార్డు గ్రహీతలు:**

సల్లీ హెూల్కర్ (మధ్యప్రదేశ్), హర్విందర్ సింగ్(హరియాణా), భీమ్ సింగ్ భావేశ్ (బిహార్), పి.దక్షిణా మూర్తి (పుదుచ్చేరి), ఎల్.హంగ్‌థింగ్ (నాగాలాండ్) భేరు సింగ్ చౌహాన్ (మధ్యప్రదేశ్), షేఖా ఏజే అల్ సబాహ్ (కువైట్) నరేన్ గురుంగ్ (నేపాల్), హరిమన్ శర్మ (హిమాచల్ ప్రదేశ్), జుమ్దే యోమ్‌గామ్ గామ్లిన్ (అరుణాచల్ ప్రదేశ్), విలాస్ దాంగ్రే (మహారాష్ట్ర) వెంకప్ప అంబాజీ సుగటేకర్ (కర్ణాటక), జోనస్ మాశెట్టి (బ్రెజిల్)

## రాష్ట్రంలో పథకాల ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం

### నాలుగు పథకాలను లాంచనంగా ప్రారంభించనున్న సర్కార్



తెలంగాణ బ్యూరో, జనవరి 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డు పథకాల ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. నేడు మధ్యాహ్నం ప్రభుత్వం ఈ నాలుగు పథకాలను లాంచనంగా ప్రారంభించబోతున్నది. ఈ నేపథ్యంలో పథకాల ప్రారంభంపై జిల్లా కలెక్టర్లతో శనివారం సీఎస్ శాంతికుమారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రేపు మధ్యాహ్నం ఒంటి గంటకు ఎంపిక చేసిన గ్రామాల్లో పథకాలు ప్రారంభం కాబోతున్నాయని ప్రతి గ్రామంలో 4 అధికారుల బృందాలను నియమించాలని కలెక్టర్లకు సూచించారు.

## ప్రభుత్వానికి చేరిన అన్ ఎయిడెడ్ స్కూల్ ఫీజు రెగ్యులేటరీ బిల్లు



హైదరాబాద్, జనవరి 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ ఫీజు రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ బిల్లు -2025 ముసాయిదా బిల్లు ప్రభుత్వానికి చేరింది. డ్రాఫ్ట్ బిల్లును తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, సభ్యులు ప్రొఫెసర్ పీ.ఎల్. విశ్వేశ్వరరావు, డాక్టర్ చారకొండ వెంకటేష్, జ్యోత్స్న శివా రెడ్డిలు, విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణాకు డ్రాఫ్ట్ ను అందచేశారు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణను తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని వచ్చే బడ్జెట్ సెషన్‌లో చట్టం వచ్చే అవకాశం ఉందని తెలంగాణ విద్యా కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్ రావు తెలిపారు. తెలంగాణ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ ఫీజు రెగ్యులేటరీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని విద్యాకమిషన్ తన డ్రాఫ్ట్ లో సిఫారసు చేసిందని సమాచారం. ప్రతిపాదిత కమిషన్‌కు సుప్రీంకోర్టు లేదా హైకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వం వహించాలని, సీనియర్ విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు, మేనేజ్‌మెంట్ సభ్యులు ఉండాలని సూచించింది. కలెక్టర్ నేతృత్వంలో జిల్లాల వారీగా ఫీజు నియంత్రణ కమిటీని కూడా కమిషన్ సిఫార్సు చేసింది. న్యాయస్థానంలో నిలబడని ఉత్తర్వును జారీ చేయడానికి బదులుగా చట్టాన్ని రూపొందించాలని విద్యా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. వినియోగదారుల ధరల సూచీని పరిగణనలోకి తీసుకుని ఫీజు ఫిక్సేషన్‌ను ప్రతిపాదించడమే కాకుండా, మూడు సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధిని కమిషన్ సూచించింది. పాఠశాల భవనం, మౌలిక సదుపాయాలు, రాబడి, ఖర్చులు, ల్యాబ్‌లు, ప్లేగ్రౌండ్‌లు ఇతర సౌకర్యాలను పరిగణనలోకి తీసుకుని నామమాత్రపు ఫీజును నిర్ణయించాలని కోరింది. ఎఎఫ్ఆర్సీ ద్వారా ప్రొఫెషనల్ ప్రోగ్రామ్‌లకు నిర్ణయించిన కనీస రుసుము తరహాలో కనీస రుసుము నిర్మాణాన్ని నిర్ణయించాలని ప్రభుత్వానికి సూచించింది. అన్ని వాటాదారులను సంప్రదించిన తర్వాత, కమిషన్ ప్రైవేట్ పాఠశాలలను ఐదు విభాగాలుగా వర్గీకరించిందని అంతర్జాతీయ, కార్పొరేట్, ప్రైవేట్, ప్రైవేట్ బడ్జెట్, గ్రామీణ పాఠశాలలుగా వాటిని విభజించింది. కమిషన్ సిఫార్సులలో పాఠశాల వెబ్‌సైట్‌లో ఫీజు వివరాలు, మౌలిక సదుపాయాల వివరాలను తప్పనిసరిగా బహిర్గతం చేయడం, పాఠశాల ఆవరణలో స్టేషనరీ, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లను బలవంతంగా కొనుగోలు చేయడాన్ని నిలిపివేయడం వంటివి ఉన్నాయి. ఫీజును నిర్ణయించడమే కాకుండా, ప్రత్యేకించి ప్రైవేట్ పాఠశాలల్లో అభ్యాస ఫలితాలపై పర్యవేక్షణను ప్రభుత్వం అప్పగించాలని టీఈసీ కోరింది.

## ఇందిరమ్మ పేరు పెడితే ప్రభుత్వం ఒక్క ఇల్లు ఇవ్వదు

మొదటి పేజీ తరువాయి



ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. కరీంనగర్‌లో శనివారం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల ఫొటోలు పెడితే రేషన్ కార్డులు కూడా ఇవ్వబోమని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంటే రేషన్ బియ్యంపై ప్రధాని ఫొటో ఎందుకు పెట్టడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇకపై కొత్త రేషన్ కార్డులపై ముఖ్యమంత్రితో పాటు ప్రధానమంత్రి ఫొటో కూడా పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉచిత బియ్యం ఎందుకు సరఫరా చేయాలని ప్రశ్నించారు. అవసరమైతే కేంద్రమే నేరుగా పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసే విషయాన్ని ఆలోచిస్తామని అన్నారు. తామే ముద్రించి ప్రజలకు రేషన్ కార్డులు ఇస్తామని వ్యాఖ్యానించారు. దావోస్ వేదికగా లక్షల కోట్ల రూపాయల పెట్టబడులపై ఎంవోయూలు జరిగాయంటూ జరుగుతున్న కాంగ్రెస్ చేస్తున్న ప్రచారమంతా హంబక్ అని బండి సంజయ్ కొట్టిపారేశారు. దావోస్ పెట్టుబడులకు సంబంధించి ఎంత మొత్తంలో ఎంవోయూలు జరిగాయి? ఎంత మందికి ఉద్యోగాలిస్తామన్నారనే విషయాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల దృష్టిని మరల్చేందుకే దావోస్ పెట్టుబడుల జాతర పేరుతో ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో పేదలకు వైద్యం అందక చస్తున్నా పట్టించుకోవడం లేదని అన్నారు. పెండింగ్ బిల్లులు రాక మాజీ సర్పంచులు ఆత్మహత్య చేసుకుంటున్నా స్పందించడం లేదని అన్నారు.

## దేశవ్యాప్తంగా జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలు

న్యూ ఢిల్లీ, జనవరి 25 (తీన్మార్ న్యూస్): జనవరి 26న దేశవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా దేశంలోని రక్షణ విభాగంలో విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి శౌర్య పురస్కారాలు అందించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సారి 942 మంది రక్షణ సిబ్బందికి శౌర్య పురస్కారాలు ప్రకటించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా, పోలీసు, అగ్నిమాపక, హెూంగార్డు, పౌర భద్రత తదితర విభాగాలకు చెందిన 942 మంది సిబ్బందికి శౌర్య పురస్కారాలు ప్రకటించారు. ఇందులో 95 మంది సైనికులకు శౌర్య పతకం, 101 మందికి విశిష్ట సేవకు రాష్ట్రపతి పతకం, 746 మందికి ప్రశంసనీయ సేవా పతకాలు లభించాయి. 95 శౌర్య పురస్కారాలలో అత్యధిక పురస్కారాలను నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో నియమితులైన సైనికులకు అందజేయనున్నారు. వీరిలో నక్సలైట్ ప్రాంతానికి చెందిన 28 మంది సైనికులు, జమ్ముకశ్మీర్ ప్రాంతానికి చెందిన 28 మంది సైనికులు, ఈశాన్య ప్రాంతానికి చెందిన 03 మంది సైనికులు, ఇతర ప్రాంతాలకు చెందిన 36 మంది సైనికులు ఉన్నారు. వీరిలో 78 మంది పోలీసులు, 17 మంది అగ్నిమాపక సిబ్బంది కూడా ఉన్నారు. 101 రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలలో 85 పోలీసు సేవకు, ఐదు అగ్నిమాపక సేవకు, ఏడు పౌర రక్షణ-హెూంగార్డ్‌లకు, నాలుగు సంస్కరణల విభాగానికి లభించాయి. 746 మెరిటోరియస్ సర్వీస్ (ఎంఎస్ఎం)పతకాలలో 634 పోలీసు సేవకు, 37 అగ్నిమాపక సేవకు, 39 సివిల్ డిఫెన్స్-హెూం గార్డ్స్‌కు, 36 కరెక్షనల్ సర్వీస్‌కు లభించాయి. రాష్ట్రాల వారీగా గ్యాలంట్రీ అవార్డుల డేటాను పరిశీలిస్తే ఈ అవార్డులను ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 11 మందికి, ఒడిశాకు చెందిన ఆరుగురికి, ఉత్తరప్రదేశ్‌కు చెందిన 17 మందికి, జమ్ముకశ్మీర్‌కు చెందిన 15 మంది పోలీసు సిబ్బందికి అందజేయనున్నారు. అస్సాం రైఫిల్స్ నుండి ఒక సైనికునికి, బీఎస్ఎఫ్ నుండి ఐదుగురు, సీఆర్‌పీఎఫ్ నుండి 19 మంది, ఎస్-ఎస్‌బీ నుండి నలుగురికి శౌర్య పురస్కారాలు లభించాయి.

రైతుల మరణ మృదంగం జరుగుతుంటే

## ప్రభుత్వం ఏంచేస్తున్నట్లు

ఆదిలాబాద్ జిల్లా, జనవరి 25 (తీన్మార్ న్యూస్): ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం వార్తమన్నూరుకు చెందిన రైతు మామిళ్ళ నర్సయ్య అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర విచారకరమన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే గడిచిన వారం రోజుల్లో నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని, రైతుల మరణ మృదంగం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఏం చేస్తున్నట్లు అని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా కాంగ్రెస్ పాలనలో రైతన్నకు భరోసా లేక మనోధైర్యం కోల్పోతున్నడు. అందరికి అన్నం పెట్టే అన్నదాతకు సున్నం పెడుతున్నది కాంగ్రెస్ పార్టీ అని ఆయన ఆరోపణలతో మండిపడ్డారు. నమ్మి ఓటేసిన పాపానికి నట్టేట ముంచి, నమ్మక ద్రోహం చేస్తున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ పూర్తి చేసినట్లు రంకెలేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న రైతులకు ఏమని సమాధానం చెబుతారంటూ ఆయన వ్యాఖ్యానించారు. రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని హరీష్ రావు అన్నారు. ఆ రైతు కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు హరీష్ రావు. ఆత్మహత్యలు పరిష్కారం కావు, బతికుండి కొట్లాడుదామని, రైతులు అధైర్య పడొద్దు, బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని పిలుపునిస్తున్నా అని హరీష్ రావు అన్నారు.

## ఏసీబీ “ఫార్ములా ఈ-రేస్ కేసు” దర్యాప్తులో కీలక పరిణామం




మొదటి పేజీ తరువాయి

ఆసక్తిగా మారింది. నిబంధనల ప్రకారం రేస్ నిర్వహించేందుకు చెల్లించాల్సిన డబ్బులను అగ్రిమెంట్‌కు విరుద్ధంగా హెచ్ఎండీఏ చెల్లించిన విషయం తెలిసిందే. అయితే అగ్రిమెంట్ లేకపోయినా చెల్లింపులు ఎవరు చేసిన నిధులు చేరింది మాత్రం ఎఫ్ఈవో సంస్థకే. దీంతో ఈ సంస్థను సాక్షిగా పరిగణిస్తారా లేదా నిందితుల జాబితాలో చేరుస్తారా అన్నదీ ఆసక్తికరంగా మారింది. మరోవైపు ఈ కేసులో మరికొంతమంది సాక్షులను ఏసీబీ విచారిస్తోంది. హెచ్ఎండీఏ లోని పలువురు అధికారుల నుండి ఏసీబీ స్టేట్‌మెంట్ రికార్డ్ చేసింది. వీరితో పాటు గతంలో ఫార్ములా ఈ-రేస్ నిర్వహణ కోసం అప్పటి ప్రభుత్వం రెండు కమిటీలను సైతం నియమించింది. ఎగ్జిక్యూటివ్ కమిటీతో పాటు మేనేజింగ్ కమిటీని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నియమిస్తూ జీవోను సైతం జారీ చేసింది. ఆ కమిటీలో ఉన్న సభ్యుల స్టేట్‌మెంట్లను ఇప్పటికే ఏసీబీ రికార్డు చేసింది. వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా త్వరలోనే కేటీఆర్ తోపాటు అరవింద్ కుమార్ కు మరో దఫా నోటీసు ఇచ్చేందుకు ఏసీబీ సిద్ధమైంది. ఇక తాజాగా ఎఫ్ఈవో సంస్థకు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత సీజన్ 10 నిర్వహణ కోసం సీఎం రేవంత్ రెడ్డిని 2023 డిసెంబర్ లోనే ఎఫ్ఈవో సంస్థ సీఈవో ఆల్బర్టో కలిశారు. జనవరి 16న ఆయనకు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. అయితే ఏసీబీ ఇచ్చిన నోటీస్‌కు జనవరి 25న ఆయన రిప్లై ఇచ్చారు. ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యేందుకు తమకు నాలుగు వారాల సమయం కావాలని కోరారు. దీనిపై ఇంకా ఏసీబీ అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

## పరేడ్ గ్రౌండ్ లో 76వ రిపబ్లిక్ డే వేడుకలు

సికింద్రాబాద్, జనవరి 25 (తీన్మార్ న్యూస్): ఆదివారం ఉదయం సికింద్రబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ లో 76వ రిపబ్లిక్ డే వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం, పోలీసులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఈరోజు నగరంలో ఉ.7:30 నుంచి ఉ.11:30 వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలు కానున్నట్లు పోలీస్ శాఖ తెలిపింది. అలాగే సాయంత్రం 4 నుంచి రాత్రి 7 గంటల వరకు రాజ్‌భవన్ లో ఎట్ హెూం కార్యక్రమం ఉండటంతో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయనున్నారు. ఈ క్రమంలో పంజాగుట్ట, బేగంపేట్, సికింద్రాబాద్ వైపు వెళ్లాలనుకునే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచించారు. అలాగే సికింద్రాబాద్ వెళ్లే ప్రయాణికులు షెడ్యూల్ కంటే ముందుగా ఆయా స్టేషన్‌కు చేరుకోవాలని సూచించారు.

## మారేడుబాక ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ ప్రకటన విడుదల

తెలంగాణ బ్యూరో, జనవరి 25 (తీన్మార్ న్యూస్): ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దక్షిణ బస్తర్ కాంకేర్, మారేడుబాక అడవుల్లో ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ ప్రకటన చేసింది. ఈ ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు కమిటీ సెక్రటరీ దామోదర్ అలియాస్ బడే చొక్కారావు మృతిచెందినట్లు పోలీసులు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, మావోయిస్టు పార్టీ ఈ ప్రచారాన్ని ఖండించింది. దామోదర్ మృతిచెందలేదని, ఆయన క్షేమంగా ఉన్నారని స్పష్టం చేస్తూ ఒక లేఖ విడుదల చేసింది. ఈ లేఖను సౌత్ జోన్ కమిటీ కార్యదర్శి సోమ్ తేర్ సమత పేరుతో విడుదల చేశారు. ఈ సందర్భంగా మావోయిస్టు పార్టీ పోలీసులపై తీవ్ర విమర్శలు గుప్పించింది. పోలీసులు కావాలనే బూటకపు లేఖలు తయారు చేసి, ప్రజల్లో అయోమయం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించింది. ఎన్‌కౌంటర్‌లో మొత్తం ఎనిమిది మంది మృతి చెందినట్లు లేఖలో పేర్కొంది. వారిలో నలుగురు మావోయిస్టులు, మిగతా నలుగురు గ్రామస్తులని వెల్లడించింది. పోలీసులు అనవసరంగా గ్రామాల్లోకి చొరబడి, అమాయక ప్రజలను బెదిరించడమే కాకుండా, దాడులకు పాల్పడుతున్నారని విమర్శించింది. మావోయిస్టు పార్టీ ప్రకటనలో “ఆపరేషన్ కగార్” పేరిట కేంద్ర, రాష్ట్ర భద్రతా బలగాలు చేపట్టిన చర్యలను తీవ్రంగా ఖండించింది. జనవరి 16, 17 తేదీల్లో దాదాపు 8,000 మంది భద్రతా బలగాలు చుట్టుపక్కల నాలుగు గ్రామాలపై దాడులు నిర్వహించినట్లు వెల్లడించింది. ఈ దాడుల సమయంలో భద్రతా బలగాలు అమాయక గ్రామస్థులను టార్గెట్ చేసి, వారి జీవితాలను ప్రమాదంలోకి నెట్టాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. దామోదర్ తన సహచరులతో ఇటీవల ఫోలన్ ద్వారా మాట్లాడినట్లు తెలిపిన మావోయిస్టు పార్టీ, తాను క్షేమంగా ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారని పేర్కొంది. కాగా, ఈ విషయంపై ఏబీఎన్ ఛానెల్ మొదట వార్తలు ప్రసారం చేసినట్లు గుర్తు చేసింది. మరోవైపు, భద్రతా బలగాలు నక్సలైట్ ప్రభావిత ప్రాంతాల్లో అనవసర ఒత్తిడి సృష్టిస్తున్నాయని, ఇది ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని మావోయిస్టు పార్టీ తన ప్రకటనలో అభిప్రాయపడింది. పోలీసుల ప్రకటనలన్నీ బూటకపు ప్రకటనలేనని, నిజాలను మలుపుతిప్పి ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. మొత్తంగా, పూజార్ కంకేర్ ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన భద్రతా బలగాల చర్యలపై మావోయిస్టు పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తమ నాయకుడు దామోదర్ భద్రంగా ఉన్నారని, ఎలాంటి అపోహలు వద్దని స్పష్టం చేసింది.

## ఇందిరమ్మ ఇళ్ల పథకంపై బండి సంజయ్‌కి పీసీసీ ఛీఫ్ కౌంటర్

హైదరాబాద్, జనవరి 25 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇళ్ల పథకంపై కేంద్రమంత్రి బండి సంజయ్‌కి పీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం మహేష్‌కుమార్‌గౌడ్ గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. బండి సంజయ్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. ప్రధానమంత్రిని గౌరవిస్తాం. త్యాగం ముందు మీరు, మీ మోదీ ఎంత. ఇంధరమ్మను బండి సంజయ్ అవమానిస్తున్నారు. బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి. కాంగ్రెస్ మాట ఇస్తే మడమ తిప్పదని ఈరోజు నాలుగు పథకాలు ప్రారంభించి మరోసారి నిరూపించుకోబోతున్నాం. నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పండుగ జరుపుకోవాలి. పదేళ్లలో బీఆర్ఎస్ కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఇండ్లు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుతో అయినా గత పాలకులకు కనివిప్పు కలగాలి. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేల అనుచరులకే సంక్షేమ పథకాలు వచ్చాయి. మా ప్రభుత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలే లబ్ధిదారుల లిస్ట్‌లో పేరు లేదని ఫిర్యాదు చేస్తున్నారు. మేం ఎవరిపై కక్ష సాధింపు చర్యలు చేపట్టలేదు. తప్పు చేస్తే మాత్రం చర్యలు తప్పవు’అని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. కాగా, ఇందిరమ్మ పేరు పెడితే ఒక్క ఇల్లు కూడా కేంద్రం ఇవ్వదంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు పెడితేనే నిధులిస్తామంటూ తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ఫొటోలు పెడితే రేషన్ కార్డులు ఇవ్వం మేమే ముద్రించి ప్రజలకు రేషన్‌కార్డులు ఇస్తామని బండి సంజయ్ చెప్పారు.
కరీంనగర్‌లో మేయర్, కార్పొరేటర్లు బీజేపీలోకి చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఇచ్చిన నిధులు, చేసిన అభివృద్ధి గుర్తించి బీజేపీలో చేరడం సంతోషమన్నారు బీఆర్ఎస్ హయాంలో చాలా ఇబ్బందులు పెట్టారు. రాజకీయ ఒత్తిళ్లతో బీఆర్ఎస్‌లో ఉన్న సునీల్‌రావు కూడా ఏం చేయలేకపోయారు. నేను హైదరాబాద్‌లో మీటింగ్‌లో గొడవ చేసిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చాక నిధులు విడుదల చేశారని బండి సంజయ్ చెప్పారు.

## రాష్ట్ర ప్రజలకు “కెసిఆర్” రిపబ్లిక్ డే శుభాకాంక్షలు

మొదటి పేజీ తరువాయి

సార్వభౌమాధికార, గణతంత్ర దేశంగా నిలుపుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 ఏండ్లయిందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాతలకు ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకికవాద మౌలిక విలువలను అనుసరిస్తూ, స్ఫూర్తిని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ ప్రతినబూనుదామని పిలుపునిచ్చారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## కుంభమేళలో ఎందుకు స్నానం చేయాలి

ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి మన భారత దేశంలో కుంభమేళా జరుగుతుంది. ఉత్తరాఖండ్ హరిద్వార్‌లో గంగా మధ్యప్రదేశ్ ఉజ్జయినీలో సిప్రా మహారాష్ట్ర నాసిక్‌లో గోదావరి ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో గంగా, యమునల సంగమంలో కుంభమేళా జరుగుతుంది. ఈ నాలుగు ప్రదేశాల్లో లక్షల జనం అక్కడి నదుల్లో స్నానాలు చేస్తుంటారు. తమ పాపాలు కడిగివేయబడతాయనీ, తమకు స్వర్గద్వారాలు తెరుచుకుంటాయనీ, భవిష్యత్తులో తమకు, తమ కుటుంబానికీ అంతా మంచే జరుగుతుందనీ ఆశపడుతుంటారు. ఆశ పడడంలో తప్పు లేదు గాని మంచి జరుగుతుందన్న దానికి ఆధారాలు లేవు. కుంభమేళా శతాబ్దాలుగా కొనసాగుతున్నా ఆధారాలు మాత్రం ఇప్పటికీ కనిపించడం లేదు ఈ కుంభమేళాకు మూలాలు ఎక్కడ? అది ఎలా ప్రారంభమైంది? కాలక్రమంలో మార్పులు చేర్పులతో, వక్రీకరణలతో అంధ విశ్వాసాలకు ఎలా ఆలవాలమైందీ? తెలుసుకోవాలంటే సాధారణ శకం ఏడవ శతాబ్దంలోకి వెళ్లాలి. ఆ కాలంలో ఉత్తర భారత దేశాన్ని ఏక రాజ్యాధికారంలోకి తెచ్చిన చక్రవర్తి హర్షుడి గూర్చి తెలుసుకోవాలి. ఆయన "దాన వీరుడు"గా ఎలా గుర్తింపు తెచ్చుకున్నాడో.. తెలుసుకోవాలి! చక్రవర్తి హర్షుడి పేరు మనకు కొత్తేమీ కాదు. చరిత్ర పాఠాల్లో చదువుకున్నదే !సాధారణ శకం 590 647 మధ్య జీవించినవాడు. 606 నుండి 647 వరకు పరిపాలించినవాడు. ఒకవైపు యుద్ధాలు చేస్తూ సామ్రాజ్యాన్ని విస్తరించడంలోను, ప్రజలను శాంతియుతంగా పరిపాలించడంలోనూ ఆయన తనకు తానే సాటి అని అనిపించుకున్నవాడు. కుంభమేళా ఈ బౌద్ధ చక్రవర్తి హర్షుడు రూపొందించుకున్న సంప్రదాయం.హర్షుడికి 'శిలాదిత్య' అనే బిరుదు ఉండేది. ఏడవ శతాబ్దంలో భారతదేశంలో పర్యటించిన చీనీ యాత్రికుడు హ్యూన్‌త్సాంగ్ రచనల్లో విషయాలు స్పష్టంగా ఉన్నాయి. ఆయన రచనకు తర్వాత కాలంలో హిందీ అనువాదం కూడా అందుబాటులో కొచ్చింది. అందువల్ల ఏమాత్రం అనుమానం లేకుండా, మనం ఈ విషయాన్ని అర్థం చేసుకోవచ్చు. హర్షుడికి యుద్ధ వీరుడిగా ఎంత పేరుందో దాన వీరుడిగా అంతకన్నా ఎక్కువ పేరుంది. దయార్ద్ర హృదయుడు కాబట్టే, ప్రజలు ఆయనను కోరుకుని రాజును చేశారు. తమ ప్రియ బాంధవుడిగా భావించారు. ఆ రోజుల్లో ఆయన చేపట్టిన దానధర్మాలను ఇప్పుడు మనం చేస్తున్న కుంభమేళాకు కొంత సంబంధముంది. ఇప్పుడు మనం చూస్తున్నది వైదిక ధర్మప్రబోధకులు తయారు చేసిన మేళా! హర్షుడు ప్రారంభించినప్పుడు దాని ఉద్దేశం వేరు. హర్షుడి రాజధాని కనౌజ్ (ఉత్తరప్రదేశ్). ఆయన త్రివేణి సంగమానికి వెళ్లి, అక్కడి నుండి అందరికీ దానాలు చేసేవాడు. ఆయన ఇచ్చే దానాలు స్వీకరించాలని జనం దూరదూర ప్రాంతాల నుండి తరలివచ్చేవారు. ఆ ప్రదేశాన్ని 'మహాదానభూమి' అని అనేవారు. మొదటి రోజు ఆయన బుద్ధుడి విగ్రహాన్ని కడిగి వైభవోపేతంగా పూలతో అలంకరించేవాడు. మొదటి రోజు ఆయన బుద్ధుడి విగ్రహాన్ని కడిగి వైభవోపేతంగా పూలతో అలంకరించేవాడు. తరువాత స్థానికంగా ఉన్న భిక్షులను, మేధావులను, పండితులను గౌరవించి వారికి కానుకలు ఇచ్చి సాగనంపేవాడు. నలంద, తక్షశిల విశ్వవిద్యాలయ అధ్యాపకుల్ని సత్కరించి కానుకలిచ్చేవాడు. ఆ తర్వాత ఇతర మతాలు పాటించేవారిని కూడా పిలిచి, మర్యాద పూర్వకంగా కానుకలు సమర్పించేవాడు. తరువాత వరుసలో విధవరాండ్రు, దుఃఖితులు, దరిద్రులు, రోగులు, అంగవైకల్యం ఉన్నవారు. ప్రార్థనా స్థలాల్లో పని చేసే మహంతులు, పాండాలు, పూజారుల వంటి వారికందరికీ వరుసగా దానాలు చేసేవాడు. తన చేతి వేళ్లకు ఉన్న ఉంగరాలు, మెడలోని రత్నాల హారాలు మొదలైన వాటిని కూడా దానం చేసేవాడు.ప్రజాధనం ప్రజలకు చేరిందంటే అంతకన్నా సార్థకత ఏముంది?" అని ప్రశాంతంగా ఊపిరి పీల్చుకునేవాడు. ఇలాంటి విషయాలన్నీ హ్యూన్‌త్సాంగ్ నోట్స్ వల్ల తెలుస్తున్నాయి. హర్షచక్రవర్తి దానగుణం ఏ స్థాయిలో ఉండేదో తెలుసుకోవడానికి ప్రచారంలో ఉన్న ఒక కథను పరిశీలిద్దాం ఒకసారి ఆయన త్రివేణి సంగమం చేరుకుని మహాదాన భూమి నుండి దానాలు చేశాడు. వంటి మీద ఆభరణాలు, చేతి ఉంగరాలు పైన ఉన్న వస్త్రాలు అన్నీ దానం చేశాడు. మొలకు ధోవతి తప్ప ఏమీ మిగలలేదు. అప్పుడు ఒకడు వచ్చి 'రాజా' అని చేయి చాపాడు. అప్పుడు ఇక ఏం చేయాలో తోచక, హర్షుడు పక్కన ఉన్న మహిళను అభ్యర్థించి ఓ కండువా తీసుకున్నాడు. ఆ కండువా తను చుట్టుకుని తన విలువైన ధోవతిని ఆ చేయి చాపి నిలుచున్నవాడికి అందించాడు.ఒంటి మీద ఉన్న గుడ్డలతో సహా ఆయన ప్రజలకు దానం చేసే వాడని ఆ కథ చెపుతుంది. దాని ఆధారంగా వైదిక ప్రబోధకులు నగ్న సన్యాసుల్ని, నాగ బాబాల్ని, అఘోరాల్ని కుంభమేళాలో చేర్చారు. ఉన్నదంతా ప్రజలకు, సమాజానికి దానమివ్వాలని శిలాదిత్య హర్షచక్రవర్తి చెపితే, దాన్ని కుంభమేళాగా మార్చి నీటిలో మునిగితే చాలు సర్వపాపహరణ జరుగుతుందని ఊదరగొట్టారు. హర్షుడు ప్రారంభించిన ఆ సంప్రదాయం ఆయన తర్వాత కూడా కొంత కాలం కొనసాగింది. జమీందారులు, ధనవంతులు, కొందరు ఆ మహాదాన భూమికి వచ్చి, నదీ స్నానాలు చేసి తమ దగ్గరున్న ధనం, బంగారం దానం చేసి వెళ్లేవారు. కాలక్రమంలో దానాలు ఆగిపోయి ఉట్టి స్నానాలు మిగిలాయిప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలకు మహా కుంభమేళా అనేది జీవితంలో ఒక్కసారి చూసే కార్యక్రమం. 2025 మహా కుంభమేళా 144 ఏళ్లకు వచ్చేది. పూర్ణ, అర్ధ కుంభానికి భిన్నంగా మహా కుంభమేళా ఉంటుంది. ఇది ప్రత్యేకమైనది. శక్తితో నింపుతుంది. లక్షలాదిమంది భక్తులు, సాధువులు, సన్యాసులు ప్రయాగ్ రాజ్ లో మహాకుంభమేళలో స్నానాల చేస్తారు. ఈ కుంభమేళాలో ప్రత్యేకంగా నిలిచే అఖారాల గురించి తప్పక ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి. భారతదేశంలో ఆక్రమదారులు, దోపిడిదారులకు వ్యతిరేకంగా పోరాడినప్పుడు అఖారాలు, సాధువులు హిందూ విశ్వాసాన్ని రక్షించడానికి వారి దంతాలు, గోర్లతో పోరాడారని చెప్తారు. మహా కుంభమేళలో కనపడే ఆరు అత్యంత, ప్రసిద్ధ అఖారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.వీళు ్ళ చాలా ప్రసిద్ధి చెందిన పురాతమైన అఖారాలు. వీళ్ళు శైవ సంప్రదాయానికి చెందిన వారు. శివుడుని రక్షకుడిగా, పరిరక్షకుడిగా ఆరాధిస్తారు. నాగ సాధువులకు ప్రసిద్ధి చెందారు. ఒంటిపై బూడిదను పూసుకుంటారు. కొన్నిసార్లు శరీరంపై ఒక్క వస్త్రం తప్ప ఇంకేమీ ఉండదు.అఖారా సాధువులు ఆధ్యాత్మిక మేధోజ్ఞానోదయం పై దృష్టి పెడతారు. ఆధ్యాత్మికత, అభ్యాసం, సామాజిక కారణాలు ఇంకా ఎన్నో వాటిల్లో నిష్ణాతులైన సాధువులని వీళ్ళు తీసుకు వస్తారు. సన్యాసం గురించే కాదు జ్ఞానం, గ్రంథాల అధ్యయనం, బోధన గురించి కూడా వీరు చెప్తారు.ధ్యానం, యోగా, స్వీయ క్రమశిక్షణకు సంబంధించినది ఆధ్యాత్మిక అభ్యాసాల ద్వారా ఆత్మ అంతర్గత ప్రయాణం పై దృష్టి పెడతారు. వీరి సమూహం ఆదిశంకరాచార్యులచే నిర్వహించబడిందని.. కపిల మహామునిచే స్థాపించబడిందని చెప్తారు.కూడా శైవ సంప్రదాయాన్ని పాటిస్తారు. మహా కుంభ సమయంలో అఖారా సాధువులు ఆచారాలు, ఊరేగింపుల్లో పాల్గొంటారు. వినయం, భక్తితో వీరు జీవిస్తారు.విష్ణువుని ఆరాధిస్తారు. నిర్మోహి అఖారా సన్యాసులు శ్రీరాముని పట్ల భక్తికి ప్రసిద్ధి చెందారు. రామాయణ బోధనలతో జీవిస్తారు. భారతదేశంలో రామ మందిర ఉద్యమంలో కూడా భాగం అయ్యారు.నాధ్ సంప్రదాయంలో ఒక భాగం. శైవమతం, యోగా, తంత్ర సంప్రదాయాలను నమ్ముతారు.

# గణతంత్ర దినోత్సవం నుంచి 4 నూతన పథకాల ప్రారంభం

**- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**
**- ఒక గ్రామంలో 4 పథకాల ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలి**
**- గ్రామాలలో ముందస్తుగా సీఎం సందేశం ప్రదర్శించాలి**
**- ప్రారంభ ఏర్పాట్ల పై వీసీ ద్వారా సమీక్షించిన సిఎస్**

మహబూబాబాద్ జిల్లా, జనవరి 25 (తీన్మార్ న్యూస్): జనవరి 26 గణతంత్ర దినోత్సవ నుంచి 4 నూతన పథకాల అమలు ప్రారంభం చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల మాట్లాడుతూ గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు.



ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాలలో 4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణీత నమునాలలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదురు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. 4 నూతన పథకాల లాంచింగ్ లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో యాడ్ చేయాలని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ ను తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితా ను ఏపిఓ %ఐ% నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణం లో జరగాలని, 4 పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో వీడియో ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఏస్ అన్నారు. 4 పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరో సారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, లాంచ్ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు. 4 పథకాల లాంచింగ్ కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, నేడు క్షేత్రస్థాయి విచారణ చేయాలని , ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి రేపటి లాంచింగ్ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు. ప్రతి మండలంలో 4 పథకాల లాంచింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరుతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నాలుగు సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మ చారి, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన పథకాల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 25 (తీన్మార్ న్యూస్): నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామంలో నాలుగు పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. పండగ వాతావరణంలో ప్రారంభోత్స వ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ప్రతి పథకం జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పారదర్శకంగా ఉండాలని ఆదేశించారు. నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై శనివారం బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేసిన సిఎస్ జనవరి 26న నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినం దుకు అధికారులను అభినందించారు. గణతంత్ర దినోత్సవం రోజు నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. జనవరి 26న ఎంపిక చేసిన అన్ని గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు నాలుగు పథకాలను అధికారికంగా ప్రారంభించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని 4 పథకాలకు సంబంధించి సదరు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవంలో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో చేర్చాలని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీని తహసిల్దార్లు, బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవోలు బృందం, రైతు భరోసా జాబితాను మండల వ్యవసాయ అధికారులు, ఇందిరమ్మ రైతు భరోసా జాబితాను ఏపిఓలు, నరేగా బృందాలు పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని, నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో పండుగ వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు చేయాలనిసూచించారు.ముందస్తుగా ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఏస్ అన్నారు. నాలుగు పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరోసారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు. నాలుగు పథకాల ప్రారంభోత్సవం కోసం ఎంపిక చేసిన



గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, క్షేత్రస్థాయి విచారణ చేయాలని, ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి ఆదివారం ప్రారంభోత్స వ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయా లని అన్నారు. ప్రతి మండలంలో నాలుగు పథకాల ప్రారంభోత్సవం కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా జరిగేందుకు, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, ప్రతి మండలం లో ప్రభుత్వ ఆదేశాల మేరకు పథకాలు అమలు తప్పనిసరిగా ప్రారంభం కావాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డి.ఆర్.డి.ఓ.నరేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ భాస్కర్, డిసిఎస్వో శ్రీనాథ్, డిపిఓ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**
**- ఒక గ్రామంలో నాలుగు పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం**
**- పండగ వాతావరణంలో ప్రారంభోత్సవ కార్యక్రమం**
**- ప్రారంభ ఏర్పాట్లపై వీసీ ద్వారా సమీక్షించిన సిఎస్**

ములుగు జిల్లా, జనవరి 25 (తీన్మార్ న్యూస్): నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడు తూ గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినం దుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్స వం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయిం చిందని అన్నారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం





ఒంటి గంటకు నాలుగు పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు.మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగా లని, 4 పథకాలకు సంబంధించి సదరు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవం లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తం గా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో చేర్చాలని అన్నారు. నూతన రేషన్ కార్డులజారీని తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితాను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితాను ఏపిఓ, నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని, నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారులు ప్రారంభోత్సవ కార్యక్రమా నికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శిం చాలని తెలిపారు. ప్రారంభో త్సవ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శిం చాలని సీఏస్ అన్నారు. నాలుగు పథకాలకు సంబంధించిన మార్గదర్శ కాలను ప్రజలకు మరోసారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారు లకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, ప్రారం భోత్సవ కార్యక్రమా నికి స్థానిక ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు. నాలుగు పథకాల ప్రారంభోత్స వం కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, క్షేత్రస్థా యి విచారణ చేయాలని,ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి ఆదివారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు. ప్రతి మండలంలో నాలుగు పథకాల ప్రారంభోత్సవం కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, ప్రతి మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పథకాలు అమలు తప్పనిసరిగా ప్రారంభం కావాలని అన్నారు. ఈ వీడియో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

జనగామ జిల్లా, జనవరి 25 (తీన్మార్ న్యూస్): గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తైనట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రతి ఒక్కరికి 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రేపు (జనవరి 26న) జరగనున్న కార్యక్రమం వివరాలిలా ఉన్నాయి. జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 8:15 గంటలకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జాతీయ జెండాను ఆవిష్కరించాక, పోలీస్ శాఖచే గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం ఉదయం 9:00 గంటలకు ధర్మకంచ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేయనున్నారు. 9:10 నుంచి 9:15లోపు పోలీస్ శాఖ వారిచే అతిథి గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం 9:15 నుంచి 9:25 లోపు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరేడ్ కార్యక్రమం. 9:25 నుంచి 9:40 గంటల వరకు జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ముఖ్య అతిథి ప్రసంగపాఠం చదివి వినిపిస్తారు. ఈ సందర్భంగా 9:40 గంటల నుంచి 10:15 వరకు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో దేశభక్తిని స్ఫురింపజేసే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ. తదనంతరం ప్రభుత్వ శాఖలచే వివిధ అభివృద్ధి పథకాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్ ల సందర్శన ఉంటుంది.

## చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి మృతి



దేవరకద్ర ప్రతినిధి,జనవరి25(తీన్మార్ న్యూస్) వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రం సమీపంలో చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిన్న చింతకుంట మండలం అల్లిపూర్ చెందిన మొహమ్మద్ షబ్బీర్ (53) మృతుడికి భార్య నలుగురు పిల్లలు ఉన్నారని, 15 సంవత్సరాలుగా కొత్తకోట మండల పట్టణంలో వంట మాస్టర్ గా పనిచేసేవాడని తెలిపారు. మద్యానికి బానిసై తన భార్యతో 16వ తేదీ నాడు గొడవపడి కనిపించకుండా పోయాడని, శనివారం నాడు మండల కేంద్రంలో డంపింగ్ యార్డ్ సమీపంలో చెట్టుకు ఉరేసుకొని మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

# నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**- జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



ములుగు జిల్లా, జనవరి 25 (తీన్మార్ న్యూస్): నిష్పక్షపాతంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటును మించి ఏమీ లేదు-నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే థీమ్ తో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, రెవెన్యూ అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు అదరపు కలెక్టర్ సంపత్ రావు లతో కలిసి పాల్గొని ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు ఓటింగ్ ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికి తెలియజేయడం కోసం జనవరి 25వ తేదీని జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు కుల మతాలకు రాగద్వేషాలకు అతీతంగా నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు తప్పనిసరిగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రధాన ఉద్దేశం అని ఓటు హక్కు ప్రాముఖ్యతపై అందరికీ అవగాహన కల్పించి 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించాలని పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో రెవెన్యూ ఉద్యోగుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో గెలుపొందిన వారికి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి రంపతి, డి సి ఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తులా రవి,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో టాస్క్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప వరం

**- కష్టంలో వచ్చిన విజయం జీవితాంతం సంతోషం నింపుతుంది**

**- ప్రజలకు అవసరం కానున్న విద్యను అభ్యసించాలి**

**- మానవుడు సంఘజీవి :మంత్రి సీతక్క**






ములుగు జిల్లా, జనవరి 25 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ప్రతిభ పరిజ్ఞానం అభివృద్ధి చేసుకోవడానికి జిల్లాలో టాస్క్ సెంటర్ ఏర్పాటు చేయడం గొప్ప వరంగా ఉందని, కష్టంలో వచ్చిన విజయం జీవితాంతం సంతోషాన్నిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ప్రతిభ, పరిజ్ఞానం పెంపొందించుకోవడం కోసం ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ ను కలెక్టర్ దివాకర్ టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ టాస్క్ సెంటర్ ఏర్పాటు చేయడం వలన మారుమూల ప్రాంతాలలోని యువతి, యువకులకు ఎంతగానో దోహదపడుతుందని, ప్రతిభా పరిజ్ఞానం లేకపోతే ఉన్నత చదువులు చదివిన లాభం ఉండదని అన్నారు. శిక్షణ పొందే క్రమంలో కొంత కష్టంగా ఉన్నప్పటికీ శిక్షణ పొందిన వారు ఉద్యోగ అవకాశాలు పొందుతారని, కష్టపడి చదివిన వారేకే విజయం దరి చేరుతుందని అన్నారు. నేటి కాలంలో కంప్యూటర్ పరిజ్ఞానం అనేది మామూలుగా మారిపోయిందని,ఐటీ రంగం పోయి ఆర్టిఫిషియల్ ఇంటిలెన్స్ యుగం వచ్చిందని అన్నారు. ప్రతి ఒక్కరికి కమ్యూనికేషన్ స్కిల్ కచ్చితంగా ఉండాలని, ఎలాంటి అవకాశాలు వచ్చిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. మానవుడు సంఘజీవి అని కొందరు ఒంటరిగా ఉండడానికి ఇష్టపడతారని అన్నారు.దేశంలో ఇతర దేశాలలో ఇక్కడ పని చేసిన పరిజ్ఞానం అనేది ముఖ్యమని, మారుతున్న పరిస్థితులను తట్టుకునే విధంగా ఎదగాలని అన్నారు. యువతి యువకులు తల్లిదండ్రులకు భారం కాకుండా ఒక లక్ష్యంతో ముందుకు సాగాలని, శిక్షణలో పొందిన ప్రతిభ, పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు ప్రస్తుత సమయంలో ప్రజలకు అవసరము కానున్న విద్యను అభ్యసిం చాలని, ప్రతిభ పరిజ్ఞానంతో ఏదైనా సాధించవచ్చు అని ఆమె అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాను చిన్నప్పటి నుండి కష్టపడి చదివిన పరిస్థితులను యువతకు వివరిం చారు. ఒక కుటుంబం బాగుపడాలంటే ఒకరికి ఉద్యోగం ఉండాలని,ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగమైన వచ్చిన అవకాశాన్ని వదల వద్దని సూచిం చారు. ఇటీవల జిల్లాలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 1200 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ సిన్హా, సీఈఓ టాస్క్, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, సీఓఓ టాస్క్, ఇ.సవీన్‌రెడ్డి, రీజినల్ సెంటర్ హెడ్, ఎం.సుధీర్, క్లస్టర్ మేనేజర్,ఎం. రామకృష్ణ, రిలేషన్ షిప్ మేనేజర్, కె.మురళీకృష్ణ, సెంటర్ మేనేజర్, సంబంధిత అధికారులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లు పాలించిన నేతలు అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదం

**- పారదర్శకంగా పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**- పార్టీలను చూడటం లేదు, వర్గాలను చూపడం లేదు**

**- బిఆర్ఎస్ నేతలపై మండిపడ్డ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు**



హనుమకొండ జిల్లా, జనవరి 25 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి నాళ్ళలోనే ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నమని,నిజమైన అర్హులకు న్యాయం జరిగేలా సర్వేలు చేపట్టిన అమలుకు సిద్ధం అవుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు,వర్ధన్నపేట శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు అన్నారు.శనివారం రోజున హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రేషన్ కార్డ్ ల ప్రక్రియ, ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న మీరు ఎందుకు రెండు పడకల ఇళ్లను అందించలేకపోయారని ప్రశ్నించారు. మీరున్న పదేళ్లలో ఎంత మందికి ఇళ్లు ఇచ్చారు. ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చారు అని నిలదీశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని అంటున్న బి ఆర్ ఎస్ నేతలకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు 3 వ స్థానం కల్పించారు. రానున్న ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడుతారనేది జగమెరిగిన సత్యం అని పేర్కొన్నారు. సాక్షాత్తు నాటి ముఖ్యమంత్రి హోదాలో వరంగల్ నగరానికి వచ్చిన ప్రతి ఏటా వరంగల్ నగరని ఇస్తనన్న 300 కోట్ల నిధులు ఏమయ్యాయి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తానని ప్రగ్భలు పలికిన కెసిఆర్ ఇప్పుడు ఎక్కడ ఉన్నాడు. ఉనికిని చాటే ప్రక్రియ చేస్తున్న బి ఆర్ ఎస్ నేతలు రానున్న రోజుల్లో మీరు భూ స్థాపితం కావడం తథ్యం అని అన్నారు. ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు మాట్లాడుతూ పారదర్శకంగా సర్వేలు జరుగుతున్నాయి. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమం పథకం అందేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టే సమయం ఆసన్నమైంది. మాజీలందరు పోలీసుల మీద నమ్మకం లేదు అనడం సిగ్గుచేటు. రైతు రుణమాఫీ రానివాళ్లకు మళ్లీ పునః పరిశీలన చేసి రైతులను ఆదుకోవాలని చూస్తున్నాం.రేషన్ కార్డ్,ఆరోగ్యశ్రీ కార్డ్,ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నిలకలేని మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులకు ప్రజలు తగిన బుద్ధి మళ్లీ చెప్తారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సి బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలుకు నేడు అట్టహాసంగా శ్రీకారం

**- అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు జిల్లా, జనవరి 25 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను సంప్రదించి వారి సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు.ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామాలకు వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సంధర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ పోస్టర్లను ఆవిష్కరించిన బిజెపి నాయకులు చికోటి ప్రవీణ్

**- ఆర్టీఐని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి**

**- ఆర్టీఐ సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్**



హైదరాబాద్, జనవరి 25 (తీన్మార్ న్యూస్): సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు చికోటి ప్రవీణ్ అన్నారు. సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్టీఐ ఆధ్వర్యంలో మార్చి నెలలో రవీంద్ర భారతి లో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్ ను చికోటి ప్రవీణ్ ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు, సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లిన పని చేయించుకోవడం తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు. ప్రభుత్వ పాలనా వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ ఆవశ్యకత ఎంతో ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యార కార్తీక్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,మేడ్చల్ జిల్లా కన్వీనర్ రామక్రిష్ణ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లం శ్రీనివాస్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిల్టర్ వాటర్ పర్మిషన్ లేని వాటిపై చర్యలు తీసుకోవాలి

**- ఆర్టీఐ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్**




నారాయణపేట జిల్లా, జనవరి 25 (తీన్మార్ న్యూస్): నారాయణపేట మున్సిపాలిటీ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఫిల్టర్ వాటర్ పర్మిషన్ లేని వాటిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ కమిషనర్ సునీత మేడంకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అందులో నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఫిల్టర్ వాటర్ నిర్వహిస్తున్న వారు చాలామంది ఉన్న,వాటిలో ఏ ఒక్కరు కూడా ఫిల్టర్ వాటర్ నడుపుతున్న వారు మున్సిపాలిటీ నుండి ఎలాంటి పర్మిషన్ లేకుండా నడుపుతున్నారు. కావున వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని, ప్రతి ఒక్క ఫిల్టర్ వాటర్ సంబంధించిన స్థలాన్ని అధికారులు పరిశీలించి, తనిఖీలు చేసి, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా ఇంచార్జీ ఎడ్ల కుర్మయ్య, అసెంబ్లీ అధ్యక్షుడు గణేష్, మద్దూరు మండల అధ్యక్షులు వెంకటయ్య, జిల్లా సభ్యులు సంద వెంకటేష్ పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా ఈ ఏడాది కోటి ఇండ్ల నిర్మాణం

కరీంనగర్: 'ఈ ఏడాదిలో దేశవ్యాప్తంగా కోటి ఇండ్లను నిర్మిస్తాం. తెలంగాణకు రావాల్సిన వాటా కంటే ఎక్కువే ఇండ్లు మంజూరు చేస్తాం. ఈ రాష్ట్రంపై కేంద్రం వివక్ష చూపుతోందన్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నా. పదేండ్లలో కేంద్రం నుంచి రూ.లక్షల కోట్లు తెలంగాణకు కేటాయిస్తే సకాలంలో ఖర్చు చేయడంలో రాష్ట్ర సర్కారు విఫలమైంది. యుటిలైజేషన్ సర్టిఫికెట్ (యూసీ)ని సమర్పించడంలో జాప్యం వల్లే కేంద్రం నుంచి నిధులు ఆగిపోతున్నాయి' అని కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని స్మార్ట్‌సిటీ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఆయన బహిరంగ సభలో ప్రసంగించారు. పదేండ్లలో రూ.10 లక్షల కోట్లకుపైగా నిధులను తెలంగాణాభివృద్ధి కోసం ఖర్చు చేశామన్నారు. పన్నుల రూపేణా రూ.2.3 లక్షల కోట్లు, వివిధ పథకాల కింద రూ. 6.2 లక్షల కోట్లు కేటాయించామని వివరించారు. గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ కింద కూడా రాష్ట్రానికి రూ.లక్ష కోట్లు కేటాయించామని తెలిపారు. ఈ ఆర్థిక (2024-25) సంవత్సరంలోనే రూ.21వేల కోట్లు కేటాయించేలా బడ్జెట్ అంచనాలను రూపొందిం చినట్టు చెప్పారు. రాష్ట్రంలో రోడ్ల నిర్మాణానికి రూ.లక్షా 20వేల కోట్లు, ధాన్యం కొనుగోళ్లకు రూ.లక్షా10వేల కోట్లు, రీజనల్ రింగ్ రోడ్డు కోసం రూ.26 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. రైల్వేలేన్, స్టేషన్ల అభివృద్ధికి పదేండ్లలో రూ.32 వేలా 946 కోట్లను కేటాయించి రాష్ట్రంలో రైల్వే రూపురేఖలే మారుస్తున్నామని తెలిపారు.

# ఓటు హక్కు వజ్రాయుధము

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, జనవరి 25 (తీన్మార్ న్యూస్): ప్రజాస్వామ్యములో ఓటు హక్కు వజ్రాయుధమని, 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శనివారము మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 15 వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు, ఉద్యోగులతో ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 15 వ జాతీయ ఓటరు దినోత్సవము సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అందరు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని, ప్రతి ఒక్కరు ఓటు హక్కుపై అవగాహన కలిపించికోవాలని కలెక్టర్ సూచించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా 18 సంవత్సరాలు పూర్తి అయిన వారికి ఓటు హక్కు కలిపిస్తూ ఎపిక్ కార్డ్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, వీరబ్రహ్మ చారి,జిల్లా అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రజల చేతిలో వజ్రాయుధం

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 25 (తీన్మార్ న్యూస్): ఓటు హక్కు ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఓటరు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని నూతనంగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లకు గుర్తింపు కార్డులు, వయోవృద్ధులైన ఓటర్లుకు సన్మానం, ఓటుహక్కు వినియోగంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్, వకృత్వ పోటీల్లో విజేతలకు, అలాగే ఎన్నికల విధుల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు బి.ఎల్.ఓ లకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ప్రజా స్వామ్య వ్యవస్థ పదిలంగా ఉండాలన్నా, ప్రజల గొంతుకలు వినపడాలన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవడం తప్పని సరి అని తెలిపారు. ప్రజాస్వామ్య భవిష్యత్తును నిర్ణయించే ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యత ను తెలిపేందుకు జిల్లాలో అనేక ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుండి జయ శంకర్ విగ్రహం వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీని అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో టీఎస్సెస్ కళాకారులు ఓటు హక్కు వినియోగంపై ఆట పాటలు ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ పోస్టర్ ఆవిష్కరించిన నగర మేయర్, మున్సిపల్ కమిషనర్, ఎమ్మెల్యే**





వరంగల్, జనవరి 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(టీఎస్ జేయు) ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం త్వరలో చేపట్టబోతున్న 2కే రన్ కార్యక్రమ ప్రచార పోస్టర్ ను శనివారం వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులకి అభినందనలు తెలియజేశారు. మరియు ఇట్టి 2కే రన్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జేయు స్టేట్ జనరల్ సెక్రటరీ తోకల అనిల్ కుమార్, స్టేట్ జాయింట్ సెక్రటరీ రావుల నరేష్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్ ప్రధాని కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి ఉపాధ్యక్షులు లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, ఈద శ్రీనాథ్, బత్తుల సత్యం, కార్యవర్గ సభ్యులు నీరుటి శ్రీహరి, నాగపూరి అవినాష్, అడుప అశోక్, కొడగానీ మోహన్ రావు, కమలాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్**



వరంగల్ జిల్లా, జనవరి 25 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. శనివారం కలెక్టరేట్ నుండి కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను సంప్రదించి వారి సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామాలకు వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సంధర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారిన రైతు బతుకు కష్టాలు తప్పవు

**- పొలాలకు దారి పరిష్కరించని అధికారులు**

**- పండించే పంట ధాన్యాన్ని మార్కెట్ కు తరలించలేక ఇబ్బందులు**

**- ఆందోళన చెందుతున్న రైతులు**





దేవరకద్ర ప్రతినిధి,జనవరి25(తీన్మార్ న్యూస్): రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో బాట ఒకటి.ప్రభుత్వాలు మారిన రైతుల బతుకులు కష్టాలు తప్పడం లేదని, తమ పొలాలకు వెళ్లేందుకు సరైన బాటలు లేకపోటవంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. తాతలు ముత్తాతలు కాలం నుంచి ఉన్న రైతు పొలాలకు నడిచే బాటలను కొందరు కను మరుగు చేస్తున్నారు. బాట పరిష్కరించని జిల్లా మండలా సర్వే అధికారులు సరైన హద్దులు ఏర్పరచలేకపోతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. తరతరాలుగా తమ కుటుంబాలు నడిచిన దారి ఒక్కసారిగా కనుమరుగవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పొలాలకు ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను తీసుకెళ్లడానికి ధాన్యం, కూరగాయలను మార్కెట్‌కు తరలించడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గట్ల వెంట, డొంకల వెంట పొలాలకు వెళ్తున్నారు. దీంతో పొలాల్లో పండిన పంటలను తరలించటం కష్టంగా మారింది. ఎరువులు, ధాన్యం, కూరగాయలను మార్కెట్‌కు మోసుకొచ్చే క్రమంలో కొందరు రైతులు గాయపడుతున్నారు. దారి లేకపోతే తమ పంట భూములన్నీ బీడు భూములుగా మారుతాయని అంటున్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు చొరవ చూపి తమ వ్యవసాయ భూముల్లోకి తాము వెళ్లేందుకు దారి చూపాలని రైతులు వేడుకుంటున్నారు.

# ప్రజలందరికీ అందుబాటులోకి రానున్న సౌర విద్యుత్ ప్లాంట్లు

**గ్రామీణ ప్రాంతాల సాధికారతకు మోడల్ సోలార్ విలేజ్ ప్రాజెక్టు**

**రైతులకు వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు గాను పీఎం - కుసుమ్**

జనగామ జిల్లా, జనవరి 25 (తీన్మార్ న్యూస్): ఇంధన భద్రత, పర్యావరణ పరిరక్షణ, తక్కువ ధరకే విద్యుత్ ఉత్పత్తి చేయాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సౌర విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు చేస్తోంది. ఈ మేరకు ప్రధానమంత్రి - సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన కింద 'మోడల్ సోలార్ విలేజ్' లో భాగంగా గ్రామీణ ప్రాంతాలను సాధికారత చేసేందుకు గాను రూ. 800 కోట్లతో మోడల్ సోలార్ విలేజ్ ప్రాజెక్ట్ కింద ఒక్కో గ్రామానికి రూ. కోటి కేంద్రం ఆర్థిక సహాయం అందిస్తోంది. ప్రతి జిల్లాకు ఒక గ్రామాన్ని సోలరైజ్ చేయడం, మొత్తం స్వయం సహాయక సంఘాలను సమృద్ధి శక్తి యూనిట్లుగా మార్చడం ప్రభుత్వ లక్ష్యం. మోడల్ సోలార్ విలేజ్ లో భాగంగా గ్రామాల్లోని నివాస గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలు, వీధి దీపాలన్నింటికీ కూడా సోలరైజేషన్ చేస్తారు. దీనికి గాను నివాస గృహాల కోసం ఒక కిలో వాట్ అయితే వంద స్క్వేర్ ఫీట్ లు, రెండు కిలో వాట్ లు అయితే 170 స్క్వేర్ ఫీట్ లు, మూడు కిలో వాట్ లు అయితే 250 స్క్వేర్ ఫీట్ ల స్థలం అవసరమవుతుంది. దేశంలోని సోలార్ పంపులు, గ్రిడ్ కనెక్టెడ్ సోలార్, ఇతర పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు రైతుల కోసం ప్రధాన్ మంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఇవేమ్ ఉత్థాన్ మహాభియాన్ (%ూవీ ఖఖూఖవీ%) పథకం కింద రైతులకు ఇంధనం, నీటి భద్రతను అందించడానికి, వారి ఆదాయాన్ని పెంచడానికి, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి, డీ-డీజిల్ని తొలగించడానికి, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి మొత్తం రూ. 34,422 కోట్లతో దాదాపు 34,800 మెగావాట్ల సోలార్ సామర్థ్యాన్ని జోడించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి నివాస గృహానికి ఈ పీఎం సూర్య ఘర్ పథకం వర్తిస్తుంది. ఈ మేరకు ఒక కిలో వాట్ కు రూ. 83700 ఖర్చుకు 30,000 సబ్సిడీ ఉంటుందని, అలాగే రెండు కిలో వాట్ కు 1,44,000కు 60,000 సబ్సిడీ, మూడు కిలో వాట్ కు 2,06,400కు 78,000 సబ్సిడీ ఉంటుంది.



**మహిళల ఆర్థికాభివృద్ధికి సౌర విద్యుత్ ప్లాంట్ల ఉత్పత్తి ద్వారా పరిపుష్టి సాధించడానికి కృషి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మోడల్ సౌర విద్యుత్ గ్రామాలను ఎంపిక చేసేందుకు గాను డీఎల్ఆర్సీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆర్థికాభివృద్ధి కోసం సౌర విద్యుత్ ప్లాంట్ల ఉత్పత్తి ద్వారా పరిపుష్టి సాధించడానికి కృషి చేస్తోందని, ఇందుకు గాను ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని, ఆ కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, జెడ్పీ సీఈఓ కన్వీనర్ గా, ఎల్డీఎం, విద్యుత్ ఎస్ఈ, తెలంగాణ రెడ్కో జిల్లా మేనేజర్ సభ్యులుగా ఉంటారని వివరించారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద జిల్లాలో 142 దరఖాస్తులు వచ్చాయని, ఈ ప్రాజెక్టులో భాగంగా 1.66 మెగా యూనిట్లు ఉత్పత్తి అవుతుందని, దానికి గాను లబ్ధిదారులకు ఏటా 49 లక్షల ఆదాయం వస్తుందని వెల్లడించారు. అలాగే మోడల్ సోలార్ విలేజ్ ఎంపికకు ప్రతిపాదనలు తయారు చేయలని సూచించారు. పీఎం కుసుమ్ పథకంలో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు 370 ఎకరాల ప్రభుత్వ భూములను గుర్తించామని, దీనిలో 12 మెగా వాట్ ల సౌర విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. జెడ్పీ సీఈఓ మాధురీ షా, ఎల్డీఎం శ్రీధర్, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, తెలంగాణ రెడ్కో జిల్లా మేనేజర్ మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విజయంలో ఓటర్లే కీలకం

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**




హనుమకొండ జిల్లా, జనవరి 25 (తీన్మార్ న్యూస్): ప్రజాస్వామ్య విజయంలో ఓటర్ల భాగస్వామ్యం కీలకం అని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ముఖ్యోద్దేశం 18 ఏళ్లు నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేయడం, ఎన్నికల్లో ఓటర్లు ఓటు వేసేవిధంగా కృషి చేస్తుందన్నారు. ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశం మనదని, మరెక్కడా లేనంత మంది ఓటర్లు మన దేశంలో ఉన్నారని పేర్కొన్నారు. ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నా యంటే ఓటర్లే అందుకు కారణమని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఓటింగ్ శాతం అధికంగా నమోదవుతుందని, కానీ పట్టణ ప్రాంతంలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతుందన్నారు. ఓటర్లు తప్పనిసరిగా ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల్లో ఓటుహక్కు కలిగిన ఓటర్లు వినియోగించుకొనే విధంగా సమాజంలో చైతన్యం రావాలన్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కు కలిగిన ఓటర్లుగా తాము తప్పనిసరిగా ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా నూతనంగా ఓటు హక్కు వచ్చిన ఓటర్లు, సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన, తదితర కార్యక్రమాలను నిర్వహించిన వివిధ శాఖల అధికారులను శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు డాక్టర్ నారాయణ, రాథోడ్ రమేష్, డీటీవో శ్రీనివాస్ కుమార్, ఇతర అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ. వి. శ్రీనివాస్ రావు, రావు అమరేందర్ రెడ్డి, కుసుమ శ్యామ్ సుందర్, నాగవెల్లి రజినీకాంత్ ఎండీ నేహాల్, ప్రవీణ్ కుమార్, ఎస్డీ. ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్ కు బానిసలు కావద్దు

**- కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి**

వరంగల్ జిల్లా, జనవరి 25 (తీన్మార్ న్యూస్): దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందని, యువత మత్తుకు బానిసలు కాకూడదని కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ ఆచార్య మల్లారెడ్డి పిలుపునిచ్చారు. నెహ్రూ యువ కేంద్ర, వరంగల్ మరియు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ సౌజన్యంతో యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సహకారంతో కాకతీయ యూనివర్సిటీలో మాథెమాటిక్స్ డిపార్ట్మెంట్ సెమినార్ హాల్ లో మత్తు మరియు మాదకద్రవ్యాల నియంత్రణ పై ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎంపిక చేయబడిన 25 మంది యువతీ యువకులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని రిజిస్టర్ ఆచార్య మల్లారెడ్డి, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ విభాగ అధిపతి డాక్టర్ భారవి శర్మ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిజిస్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపన లక్ష్యంగా యువత పని చేయాలని, మాదక ద్రవ్యాల కి బానిస కాకుండా మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలనీ సూచనలు చేశారు. ఆంటీ నార్కోటిక్స్ డిఎస్పి సైదులు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా గంజాయి మత్తులో పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని, ఒకసారి అలవాటైతే అది వ్యసనంగా మారుతుందని మత్తుకు బానిసలు కావద్దని యువతకు సూచించారు. రిసోర్స్ పర్సన్స్ గా ప్రముఖ సైక్రియాటిస్ట్ డాక్టర్ ప్రహసిత్, పిపిటి ప్రెజెంటేషన్ తో యువత కి మాదక ద్రవ్యాలు తీసుకుంటే ఇలాంటి అనర్థాలు జరుగుతాయో వివరించడం జరిగింది. తమ చుట్టూ పక్కల ఎవ్వరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్ మరియు హెల్ప్ లైన్ నంబర్ 1933 కి తెల్పవల్సిందిగా యువత ను కోరారు. ఈ కార్యక్రమంలో మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ విభాగ అధిపతి డాక్టర్ భారవి శర్మ , హాస్టల్స్ డైరెక్టర్ డా.ఎల్.పి. రాజ్ కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, న్యాయవాది బానోతు మహేందర్, ఎక్స్ ఎన్ వై కే వాలంటీర్స్ వెల్దండీ సురేష్ , గాలి బిక్షపతి లు పాల్గొన్నారు.





-Anvesh Chinthala,
DYO NYK Warangal
Mybharat.

# గణతంత్ర దినోత్సవం నుంచి 4 నూతన పథకాల ప్రారంభం

## రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 25 (తీన్మార్ న్యూస్): జనవరి 26 గణతంత్ర దినోత్సవ నుంచి 4 నూతన పథకాల అమలు ప్రారంభం చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల మాట్లాడుతూ గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాలలో 4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణిత నమునాలలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదురు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. 4 నూతన పథకాల లాంచింగ్ లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ



సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో యాడ్ చేయాలని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ ను తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితా ను ఏపిఓ %ఢ% నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణం లో జరగాలని, 4 పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో వీడియో ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు. 4 పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరో సారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, లాంచ్ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు. 4 పథకాల లాంచింగ్ కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, నేడు క్షేత్రస్థాయి విచారణ చేయాలని, ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి రేపటి లాంచింగ్ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు. ప్రతి మండలంలో 4 పథకాల లాంచింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరుతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జూతేష్ వి. పాటిల్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రామసభలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. నూతనంగా 45 వేల 332 రేషన్ కార్డు దరఖాస్తులు, 38 వేల 369 ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, 1121 రైతు భరోసా దరఖాస్తులు, 15672 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా దరఖాస్తులు మొత్తం 1,00,494 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. 4 నూతన పథకాల లాంచింగ్ కు ప్రభుత్వ ఆదేశాల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి , వ్యవసాయ శాఖ అధికారి బాబురావు,మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ చేతులమీదుగా ములుగు తహసిల్దార్ అవార్డు స్వీకరణ



ములుగు జిల్లా, జనవరి 25 (తీన్మార్ న్యూస్): ఉత్తమ సహాయ ఎన్నికల ఓటర్ నమోదు అధికారిగా భారత ఎన్నికల సంఘం రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ఎన్నికల అధికారిచే గుర్తింపు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 15వ జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకుని ఉత్తమ ఎన్నికల విధానాల అనుసరణ బెస్ట్ ఎలక్టరల్ ప్రాక్టీసెస్ గా ములుగు తహసిల్దార్ ఎన్. విజయ భాస్కర్ ప్రశంసా పత్రం పొందడం జరిగింది.

# ఓటు అనేది వజ్రాయుధం

## జిల్లా జడ్జి నిర్మల గీతాంబ

## 18 సం. నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా, జనవరి 25 (తీన్మార్ న్యూస్): 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జాతీయ ఓటర్లు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎం.ఏ) హాల్ లో నిర్వహించిన సమావేశానికి జిల్లా జడ్జి బి.వి నిర్మల గీతాంబ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, మున్సిపల్ కమిషనర్ అశ్విని తనాజీ వాకడే, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి లు పాల్గొని ప్రతిజ్ఞ మరియు ఫ్లాష్ మబ్ అనంతరం ర్యాలీ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో భారత ఎన్నికల ప్రధాన కమిషన్ రాజీవ్ కుమార్ సందేశాన్ని పిపిటి ద్వారా ప్రజలకు వినిపించడమైనది. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేయించడమైనది. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ కి శాలువాలు పూలమాలలతో సన్మానించడం జరిగింది. జూనియర్ ఓటర్స్ కి ఓటర్ కార్డును అందించడమైనది. ఈ సందర్భంగా జిల్లా జడ్జ్ బీ.వీ.నిర్మల గీతాంబ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లాడుతూ ఓటు హక్కు అనేది ఫండమెంటల్ రైట్ అని, ప్రజాస్వామిక దేశంలో మనం స్వేచ్ఛ సమానత్వం మనం అనుభవిస్తున్న తీరుని చూసినట్లయితే బయటి దేశాలతో పోలిస్తే మనం ఎంతో ప్రశాంతంగా ఉన్నట్లు తెలుస్తుందని వారు అన్నారు. దేశ అభివృద్ధికి మంచి నాయకులను ఎన్నుకోవడంలో మనకు ఓటు అనేది వజ్రాయుధాన్ని ,18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు తప్పనిసరిగా ఓటును ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఉచితాల పేరుతో



ప్రజలను సోమరితనం చేసే తీరును మనం గమనించి ఓటును ఏలాంటి ప్రలోభాలకు లోనవ్వకుండా మనకు నచ్చిన నాయకుని ఎన్నుకునే అవకాశం ఒక ఓటరుకు మాత్రమే ఉంటుందని అన్నారు. ప్రజాస్వామ్య విలువలతో కూడుకున్న ఓటు హక్కును ఎంతో విలువైనదిగా భావించి ప్రతి ఒక్కరూ ఓటు వేసి మంచి నాయకుడిని ఎన్నుకోవాలని యువతకు, ప్రజలకి పిలుపునిచ్చారు. ఓటును నమోదు చేసుకునే విధానాన్ని అనేక ప్రచారం మాధ్యమాలలో ప్రచారం చేయడం జరుగుతుంది. అదేవిధంగా ప్రభుత్వ యంత్రాంగం కూడా ఓటు అవేర్నెస్ లో స్వీప్ యాక్టివిటీస్ ద్వారా ప్రజలకి అవేర్నెస్ కల్పించి జిల్లాను ముందు ఉంచాలని ఈ సందర్భంగా వారు అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గత ఎన్నికల లో జిల్లా యంత్రాంగం టీం వర్క్ చేసినందుకు ఈ రోజు హైదరాబాదులో నిర్వహించనున్న స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కి అవార్డు ప్రకటించడమైనదని, దాని మీ అందరితో పంచుకోవడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. (అర్బన్ ఆపతి) నగర ఉదాసీనత వైఖరి నరగల్లో నే కనిపిస్తుందని దానిని విడనాడి ప్రతి ఒక్కరూ ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అన్నారు అర్బన్ ఆపతి



వలన నేను ఒక్కరినే ఓటు వేయకపోవడం వలన జరిగే నష్టం ఏముంది, అనే ఆలోచనలు ప్రతి ఒక్కరికీ కలిగినట్లయితే ఓటులో నాణ్యతలోపంతో పాటు నిజమైన నాయకుణ్ణి ఎన్నుకోలేకపోతామని, అలా కాకుండా ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఉపయోగించుకున్నట్లయితే ఒక మంచి నాయకున్ని ఎన్నుకున్న వాళ్లమవుతామని, జిల్లా కలెక్టర్ అన్నారు. ఓటు అనే వజ్రాయుధాన్ని మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలని దీని విలువలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ జిల్లాలో అధిక శాతం పెంచేందుకు జిల్లా యంత్రాంగం అంతయు టీం వర్క్ చేసి ఓటు శాతాన్ని 3.8% ఓటు పెంచుకోగలిగామని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అన్నారు. అనంతరం సంతకాల సేకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, డి ఆర్ వో విజయలక్ష్మి, తాసిల్దార్ లో ఇక్బాల్,నాగేశ్వర్ రావు, డిఇఓ జ్ఞానేశ్వర్, డి ఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు, డివైస్ ఓ సత్యవాణి, జెడ్ పి సీఈవో రామ్ రెడ్డి,డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బాలికలు గొప్ప లక్ష్యాలతో ముందుకు సాగాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి: బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం వేడుకలలో ఆయన పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో బాలికలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని, ఆ పరిస్థితి నేడు మారి బాలికలకు సమానంగా విద్యా అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, బాలికలు ఈ రంగంలో రాణించలేరనే అపోహలను తొలగించే దిశగా బాలికలంతా విద్య, వైద్యం, క్రీడలు, సాంస్కృతిక, మొదలైన వివిధ అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. బాలికలను సంరక్షించాలని, వారిని చదివించాలని బాల్య వివాహాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నేటి బాలికలు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బేటి బచావో బేటి పడావో కు మద్దతుగా ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ బోర్డు పై కలెక్టర్ సంతకం చేశారు. ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం సంబంధించి పోస్టర్ ఆవిష్కరించారు, కలెక్టరేట్ ఆవరణలో విద్యార్థినులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిసిడిఓ జి. కవిత, పెద్దపల్లి సీడీపీవో కె. కవిత, సంపద కుమారి ,అంగన్వాడీ సూపర్ వైజర్లు ప్రేమలత, పుష్పాలత, డీసీపీఓ కమలాకర్, పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ కె. అనిల్, సఖి కోఆర్డినేటర్ డి. స్వప్న, చైల్డ్లైన్ కోఆర్డినేటర్ బి. ఉమాదేవి, మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిటరసీ ఎస్. సంధ్య, అకౌంటెంట్ సమత, ఐసిపిఎస్, సఖి బృందాలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ లబ్ధిదారులకు పథకాలు అందుతాయి..

లిస్టులో పేర్లు రాని వారు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి. వాస్తవలకు దగ్గరగా ప్రజాపాలన ఉండాలనే లక్ష్యం తోనే గ్రామసభలు నిర్వహించి అర్హులను గుర్తిస్తున్నాం.. ఈ నాలుగు సంక్షేమ పథకాల గురించి లిస్ట్ లో పేర్లు రాని వారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం..... ప్రజా పాలనలో భాగంగా ఈ రోజు నల్గొండ జిల్లా, చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం, యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లకి గ్రామం మరియు రామన్నపేట పట్టణంలో రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డులకు జాబితా ఆమోదించుట కొరకు నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమాలలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ ఈ గ్రామ సభలలో వారు మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాల అమలు కోసం గ్రామ సభలు నిర్వహించి అభ్యంతరాలు, దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆ నిరుపేదలను గుర్తించడం ప్రతి మండలంలోని అధికారుల బాధ్యత అని అన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు హైరానా పడకుండా ఉండాలని కోరారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అసలైన లబ్ధిదారులను గుర్తించడం కోసమే ప్రతి గ్రామంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రభుత్వాన్ని ప్రజల ముందుకు తీసుకురావడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం అని అన్నారు.

# విలీన గ్రామాల అభివృద్ధికి కృషి

## - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## - రెండు కోట్ల 38 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## - నూతన రిజర్వాయర్ నుండి మంచినీటి సరఫరా ప్రారంభం

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ, సుల్తాన్పూర్, ఐలాపూర్, ఐలాపూర్ తాండ, దయారా పరిధిలో రెండు కోట్ల 38 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేసిన . అనంతరం పటేల్ గూడ పరిధిలో నిర్మించిన రిజర్వాయర్ నుండి మంచి నీటి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో విలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ద్వారా చేసి నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు




అందిస్తున్నామని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరిని అభివృద్ధి లో భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. విలీన గ్రామాల పరిధిలో ఏర్పాటు అవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, జలమండలి జీఎం సుబ్బారాయుడు, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు.

# ఆదివాసీలను అడవికి దూరం చేసేందుకే ఎన్కౌంటర్లు

## - ఖనిజ సంపదపై కేంద్రం కుట్ర : పౌర హక్కుల సంఘం నేత, ప్రొఫెసర్ జి.హరగోపాల్

హిమాయత్ నగర్: ఆదివాసీలను అడవి నుంచి దూరం చేసేందుకే కేంద్రం బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నదని పౌర హక్కుల సంఘం నేత, ప్రొఫెసర్ జి.హరగోపాల్ అన్నారు. ప్రకృతిని దోపిడీ చేసి, ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. ఛత్తీస్‌గఢ్ బస్తర్‌లో జరుగుతున్న ఎన్కౌంటర్లపై హైదరాబాద్ హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ప్రజా సంఘాలు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఆపరేషన్ కగార్ పేరిట బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీలకు భూమిపై హక్కును రాజ్యాంగం కల్పించిందని, ఆ హక్కును కేంద్ర ప్రభుత్వం, ఛత్తీస్‌గఢ్ బీజేపీ ప్రభుత్వం కాలరాస్తున్నాయని విమర్శించారు. మావోయిస్టు రహిత దేశంగా మారుస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా మాట్లాడుతున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి విఘాతమని అన్నారు. కేంద్ర



ప్రభుత్వం ఆదివాసీలతో చర్చలు జరపాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. ఇప్పటివరకు జరిగిన ఎన్కౌంటర్లు అన్నీ ప్రభుత్వ హత్యలేనని, ఆపరేషన్ కగార్ హత్యాకాండను వెంటనే నిలిపివేసి చర్చలు జరపాలని కోరారు. ఆదివాసీ ప్రజలకు సంఘీభావంగా పౌర సమాజం అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నారాయణరావు, పీయూసీఎల్ అధ్యక్షులు బాలకిషన్ రావు, ప్రధాన కార్యదర్శి జయ వింధ్యాల తదితరులు పాల్గొన్నారు.

# జల్ జీవన్ మిషన్ తో 74% గృహాలకు అందుబాటులో స్వచ్ఛమైన నీరు

కరీంనగర్: దేశం లోనే తెలంగాణ రాష్ట్రం సుసంపన్నమైన రాష్ట్రం. ఈ భూమి యొక్క ధైర్యవంతుల పుత్రుల సహకారం ప్రశంసనీయం. మీరు చాలా కష్టపడి పని చేసే వ్యక్తులని కేంద్ర పట్టణాభివృద్ధి విద్యుత్ గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ అన్నారు. కరీంనగర్ లో జరిగిన బహిరంగ సభలో అయన ప్రసంగించారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ కరీంనగర్ అంటేనే ధైర్యం మరియు పరాక్రమం ఈ మట్టిలో ఏముందో నాకు తెలియదు. , కరీంనగర్ కు చాలా ముఖ్యమైన లక్షణాలు ఉన్నాయని నేను విన్నాను, పవిత్రమైన గోదావరి నది ప్రవహించే నేల ఇది. ఈ భూమి సారవంత మైన పొలాలకు నిలయం ఇది ఆధ్యాత్మిక భూమి. ఈ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ లోని ఐదు డివిజన్లలో నుండి 2,660 ఇళ్లల్లో 24 గంటల పాటు నిరంతరాయంగా తాగునీటిని సరఫరా అందించడం అనేది ఒక చారిత్రాత్మకమైన విజయం. ఇలాంటి మహత్కార్యాన్ని నా చేతుల మీదుగా ప్రారంభింప చేయడం చాలా సంతోషంగా ఉంది. మన ప్రధాని మోడీజీ కలలు కన్న ప్రగతి ఫలాలు ఇలా ఒక్కొక్కటి సాకారం అవుతుండడంతో గర్వకారణంగా ఉందని అన్నారు. ఒక ఆశయం పుట్టడం వేరు దాన్ని నెరవేర్చడం వేరు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇలా ప్రణాళికా యుతమైన అభివృద్ధిని నెరవేర్చడంతోనే ప్రజల నుంచి రాజకీయ నాయకుడికి మనిషి గుర్తింపు లభిస్తుంది. సేవకుడిగా మంచి పేరు అందుతుంది.

## నిబంధనల ప్రకారం ప్రయివేట్
# ఆసుపత్రుల్లో సేవలు అందించాలి



జయశంకర్ భూపాలపల్లి: ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని యోధా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, దేవ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రులలోని అల్ట్రా సౌండ్ మెషిన్ లను పరిశీలించారు. అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ.. ప్రైవేటు ఆసుపత్రులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వైద్య సేవలు అందించాలని అనుమతి పత్రాలను, వార్డులలో మరియు పేషెంట్స్ కి అందిస్తున్న సేవలు వారికి కల్పిస్తున్న సౌకర్యాలు గురించి ఆసుపత్రులలో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆసుపత్రులకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని రిజిస్ట్రేషన్ లేని ఆస్పత్రులపై చట్టపర్యమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆసుపత్రి రిజిస్ట్రేషన్ పత్రాలు, బయో మెడికల్ వేస్ట్ రిజిస్ట్రేషన్, పొల్యూషన్, ఫైర్ పత్రాలను తనిఖీ చేశారు ప్రైవేట్ ఆసుపత్రులలో చార్జిలిస్టు, టెస్టుల వివరాలు తెలిపే విధంగా బోర్డులు తెలుగులో ఏర్పాటు చేయాలన్నారు. డాక్టర్ల పేర్లు, స్టాఫ్ వివరాలు డిస్ప్లే చేసి ఉంచాలని తెలియజేశారు, అర్హత అలిగైన సిబ్బందిని మాత్రమే ఆసుపత్రులలో నియమించాలని సూచించారు. యోధ హాస్పిటల్ లో అల్ట్రాసౌండ్ మిషన్ పనితీరును పరిశీలించారు. ఆన్లైన్లో విధిగా అప్లోడ్ చేస్తున్నారా లేదా చూశారు రికార్డును పరిశీలించి సిజేరిన్ ఆపరేషన్లను తగ్గించి సాధారణ కాన్పులు చేయాలని సూచించారు. ప్రతి నెల విధిగా ఫామ్ ఎఫ్ మరియు సి సెక్షన్ ఆడిట్ ఫామ్ ఆఫీసుకు సబ్మిట్ చేయాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో పిఓ ఎంసి హెచ్ డాక్టర్ శ్రీదేవి డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణం లో ప్రజాభిప్రాయ సేకరణ జరగాలి

### ఎన్టీపీసీలో కొత్త ప్లాంట్ నిర్మాణం కోసం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం
### భద్రత ఏర్పాట్ల పై సమీక్ష



గోదావరిఖని: రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అధ్యక్షతన ఈ నెల 28 వ తేదీన జిల్లా పరిషత్ పాఠశాల, జ్యోతి నగర్ ఎన్టీపీసీ లో జరిగే ఎన్టీపీసీలో 2400 మెగా వాట్ల కొత్త ప్లాంట్ నిర్మాణం కోసం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం కు సంబందించి పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ వేణు , పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., ఎన్టీపీసీ, రెవిన్యూ అధికారులు, ఇతర శాఖ ల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశం లో పటిష్టమైన భద్రత బందోబస్త్ ఏర్పాట్లు, కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, చర్యలు, ఎన్ని గ్రామాలు, ఎంతమంది ప్రజలు హాజరు అవుతారు, సమావేశం లో పాల్గొనే ముఖ్యమైన వారి లిస్ట్ గురించి, పాస్ ల ఇష్యూ, బారికేటింగ్ ఏర్పాటు, మీటింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ ఎంట్రీ, ఎగ్జిట్ దారుల గురించి, ఆఫిషల్స్ వచ్చే దారిలో బందోబస్త్ మరియు పబ్లిక్ వచ్చే దారిలో క్యూ ఆర్టి టి ల ఏర్పాటు, పబ్లిక్ మీటింగ్ పబ్లిక్ గ్యాలరీ లో పోలీస్ సిబ్బంది ఏర్పాటు, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ డైవర్షన్స్, పార్కింగ్ స్థలాలు గురించి, పబ్లిక్ భోజనాలకి సంబందించిన ఏర్పాటు స్థలం, ఎప్పటి నుండి ఇప్పటివరకు మీటింగ్ కార్యక్రమం, సమావేశం లో ఏర్పడే ప్రధాన సమస్యలు, వాటిపై ముందస్తు చర్యల పై చర్చించడం జరిగింది. ఈ సమావేశం లో పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) వేణు , పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘువేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, చందన్ కుమార్ సమంత, ఎన్టీపీసీ, సిజీఎమ్, బి. కె. శికధర్ బినోయ్ జోషి ఏజీఎం ప్రవీణ్, డీజీఎం హెచ్ఆర్ , కె. వి. రావు, డి జీ ఎం , బి గంగయ్య ఆర్డీవో పెద్దపల్లి, ది. వి. కె శాస్త్రి ఎం. వాసంతి తహసిల్దార్ కమాన్పూర్, జ్యోతి తహిసిల్దార్ పాలకుర్తి, తూము రవీందర్, తాసిల్దార్, అంతర్గం, టి రాజలింగు అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, కుమారస్వామి తహసిల్దార్ రామగుండం, బిక్షపతి, ఇ ఇ , టీజీపీసీబీ రా ఓ రామగుండం, వీరేష్, ఏ ఇ ఇ ,టీజీపీసీబీ, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి,గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కుమార్, అంతర్గం ఎస్ఐ వెంకట్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, ఎన్టీపీసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో కయ్యాలు

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య అంతర్గత పోరు రోజుకోతీరున రచ్చకెక్కుతోంది. ప్రధానంగా పాత, కొత్త నేతల మధ్య సయోధ్య కుదరడం లేదు. సొంతపార్టీకి చెందినవారికి వ్యతిరేకంగా క్యాడర్ రోడ్డెక్కడంతో కాంగ్రె స్ నాయకత్వానికి తలనొప్పిగా మారింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరికను కాట శ్రీనివాస్, ఆయన వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మహిపాల్రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తల ను వేధించాడని, ఇప్పుడు పార్టీ మారినా బీఆర్ఎస్ వాళ్లకే పెద్దపీట వేస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. ఏకంగా గూడెం దిష్టి బొమ్మను దగ్ధం చేయడంతో పాటు ఎమ్మె ల్యే క్యాంప్ ఆఫీస్కు వెళ్లి దాడి చేయడం వరకు వెళ్లింది. క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్రెడ్డి ఫొటో బదులు కేసీఆర్ ఫొటో పెట్టడంపై కాంగ్రెస్ కేడర్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి సైతం కేసీఆర్ ఫొటో ఉంటే తప్పేంటని, ఎదురు ప్రశ్నించడంతో పాటు.. ఆఫీస్పై దాడికి యత్నించినవారిని జైలుకు పంపుతానని హెచ్చరించారుపంచాయితీ ఎంతకు దారితీస్తుందోనని రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. ఖైరతాబాద్ ఎమ్మె ల్యే దానం నాగేందర్ రాకను ఖైరతాబాద్ కార్పొరేటర్, పీజేఆర్ కూతురు విజయారెడ్డి వ్యతిరేకించారు. అధిష్ఠానం విజయారెడ్డిని బుజ్జగించి దానంను పార్టీలో చేర్చుకుంది. అయితే ఇటీవల హైడ్రా, ఫార్ములా రేసు తదితర విషయాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడటం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో పాత, కొత్త నేతల మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. జగిత్యాల నియోజకవర్గంలో వర్గ విభేదాలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్రెడ్డి, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిన ఎమ్మెల్యే సంజయ్కుమార్ మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గమనే పరిస్థితి నెలకొంది. సంజయ్ రాకను జీవన్రెడ్డి వ్యతిరేకించారు. గద్వాలలో ఎమ్మె ల్యే బండ కృష్ణమోహన్రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ సరితా తిరుపతయ్య యాదవ్ వర్గాల మధ్య పొసగడం లేదు. బాన్సువాడ నియోజకవర్గంలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్రెడ్డి, కాంగ్రెస్ నేత ఏనుగు రవీందర్రెడ్డి మధ్య ఈ తరహా పరిస్థితి నెలకొంది. ఏనుగు వర్గం నాయకులు ఏకంగా గాంధీభవన్కు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. స్టేషన్ఘన్పూర్లో సింగాపురం ఇందిర ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాకను వ్యతిరేకించారు. వెనువెంటనే కడియం శ్రీహరి కూతరు కావ్యకు వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వడాన్ని స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ఇంకా జీర్ణించుకోలేకపోతున్నాయి. పటాన్చెరు కాంగ్రెస్లో జరిగిన వర్గ విభేదాలపై వాస్తవాలు తెలుసుకునేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్గౌడ్ విచారణ కమిటీ వేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పీసీసీ ఉపాధ్యక్షుడు ఎంఆర్జీ వినోద్రెడ్డి కమిటీలో ఉన్నారు. వీరు నియోజకవర్గంలో పర్యటించి.. అక్కడి నాయకుల మధ్య జరిగిన గొడవ, పార్టీ శ్రేణుల నుంచి ఫీడ్బ్యాక్ తీసుకొని పీసీసీకి నివేదిక ఇవ్వనున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో అంతర్గత పోరు నేపథ్యంలో గాంధీభవన్లో పోలీసుల పహారా పెంచారు. ఏ వర్గం ఎప్పుడొచ్చి ఆందోళన చేస్తారో తెలియని పరిస్థితి నెలకొనడంతో పోలీసు బందోబస్తు మరింత పెంచినట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితం యూత్ కాంగ్రెస్ నాయకుల మధ్య జరిగిన ఘర్షణ, అంతకు ముందు బీజేపీ శ్రేణులు గాంధీభవన్ ముట్టడి యత్నంతో గాంధీభవన్కు భద్రత మరింత పెంచారు.

# నిరసనల వెనుక...ప్రతిపక్షాల హస్తం

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా జనవరి 26న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా స్కీమ్ లతో పాటు, కొత్త రేషన్ కార్డుల మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. అందులో భాగంగా ఇప్పటికే గ్రామసభలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ గ్రామసభల్లో ఇందిరమ్మ గృహాల లబ్ది పొందిన లబ్దిదారుల జాబితాను కూడ అధికారు లు ప్రజల ముందుంచుతున్నారు. గ్రామసభల నిర్వహణ వెనుక ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే.. ఎవరైనా అనర్హులు ఉంటే ఫిర్యాదులు స్వీకరించడం, అలాగే అర్హత ఉండి జాబితాలో లేని వారి నుండి దరఖాస్తులు స్వీకరించడమే. సామాన్య ప్రజానీకం మాత్రం గ్రామసభలకు హాజరై పారదర్శకత జాబితా తయారీలో కనిపిస్తుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కూడ ఒక్క విమర్శను కూడ ఎదుర్కోకుండ పక్కాగా జాబితాలు తయారు చేసి సభల్లో ప్రవేశపెడు తున్నారు. అదే ఇప్పుడు బీఆర్ఎస్ లోని కొందరు కార్యకర్తలకు రుచించ డం లేదట. పారదర్శకంగా అర్హులను అధికారులు గుర్తిస్తుంటే, లేదు లేదు అలా జరగడం లేదంటూ గ్రామసభల్లో తెగ హంగామా చేస్తున్నారు. ప్రజలు మాత్రం తమకు పథకంతో లబ్ది చేకూరడంపై ఆనందం వ్యక్తం చేస్తుంటే, బీఆర్ఎస్ అనుకూల మీడియా మాత్రం అర్హతలు లేని ప్రజల వద్దకు వెళ్లడం మీ అభిప్రాయం ఏమిటని అడగడం, దానికి వారు సమాధానం చెప్పడం అదే ప్రచారం సాగిస్తున్నట్లు కాంగ్రెస్ అంటోంది. ప్రభుత్వం ఏమాత్రం దాపరికం పాటించకుండ, ప్రజల ముందే అన్ని జాబితాలను ఉంచి దరఖాస్తులు స్వీకరిస్తుంటే ఇదేం గోల నాయనా అంటూ లబ్దిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారట. ఇలాంటి ఘటనలపై మంత్రి కోమటిరెడ్డి స్పందించారు. ఇలాంటి ఘటనలు తమ దృష్టికి వచ్చాయని, అర్హత ఉంటే దరఖాస్తు చేస్తే చాలు, లబ్ది ఖాయం అన్నారు. గ్రామసభల్లో కొందరు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కావాలనే దురుద్దేశ పూర్వకంగా అలజడి సృష్టిస్తున్నారని అటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. పథకాలు లేకుంటే పథకాలు ఎక్కడనేది కూడ బీఆర్ఎస్ పార్టీనేనని, ఇప్పుడు గ్రామసభలు నిర్వహిస్తుంటే అడ్డుకొనేది కూడ బీఆర్ఎస్ లీడర్స్ అంటూ మంత్రి అన్నారు. ఇది ఇలా ఉంటే సభల్లో పాల్గొనే ప్రజలు మాత్రం గ్రామసభల నిర్వహణపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామసభల్లో హంగామా చేసే బీఆర్ఎస్ కార్యకర్తలకు క్లాస్ తీసుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే ఉంటే బీఆర్ఎస్ కు ప్రజలే బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని కాంగ్రెస్ అంటోంది. మొత్తం మీద గ్రామసభల్లో కూతలు కోస్తున్న క్యాడర్ కి బీఆర్ఎస్ ఫుల్ స్టాప్ పెట్టేనా? లేక ప్రజల ఆగ్రహానికి గురయ్యేనా అన్నది ముమ్ముందు తేలుతుందని కాంగ్రెస్ అంటోంది.

# వరిలో నల్గొండ టాప్...

నల్గొండ: ఉమ్మడి నల్గొండ జిల్లాలో యాసంగి సాగు జోరందుకున్నది. రాష్ట్రంలోనే అత్యధికంగా వరి సాగు జిల్లాలోనే చేస్తున్నారు. ఆరు తడి పంటల వైపు రైతులు ఆసక్తి చూపించడం లేదు. ప్రస్తుతం నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో వరి నారు దశలో ఉండగా మరో వారం రోజుల్లో నాట్లు పూర్తి కానున్నాయి. యాసంగిలో గతంలో అన్ని రకాలు పంటలు సాగు చేసిన రైతులు ఇప్పుడు వరి పంటనే ఎక్కువగా సాగు చేస్తున్నారు. కొనుగోలు సమయాల్లో కొంత ఇబ్బందులు ఎదురైనా వరి సాగువైపే మొగ్గు చూపుతున్నారు. గడిచిన సీజన్ల మాదిరిగా ఈసారి కూడా వరి వైపే రైతులు మొగ్గు చూపుతారని అగ్రికల్చర్ ఆఫీసర్లు అంచనా వేశారు. సూర్యాపేట జిల్లాలో 4,15,759ఎకరాల్లో పంట లు వేయగా.. వీటిలో 4.15లక్షల ఎకరాల్లో వరి సాగు అవుతుంది. మరో 759 ఎకరాల్లో ఆరు తడి పంటలను సాగు చేస్తున్నారు. ఆరు తడి పంటల్లో అత్యధికంగా పల్లి 350ఎకరాలలో సాగవుతోంది. మొక్కజొన్న 260ఎకరాలు, జొన్నలు 65ఎకరాలు పెసర కేవలం 25ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు..నల్గొండ జిల్లాలో 5.83,620 ఎకరాల్లో పంట సాగు చేయగా వీటిలో 5,56,920 ఎకరాల్లో వరి ఉంది. మరో 26,700 ఎకరాల్లో ఆరు తడి పంటలను సాగు చేస్తున్నారు. ఆరు తడి పంటలలో అత్యధికంగా వేరు శనగ 21 వేల ఎకరాలలో సాగు చేయగా పెసర్లు 2 వేల ఎకరాలలో, 2,200 ఎకరాలలో జొన్నలు సాగు చేశారు..యాదాద్రి జిల్లాలో సాగు చేయడానికి 6 లక్షలు ఎకరాల అనువైన భూమి ఉంది. అన్ని పంటలు, తోటలు కలుపుకొని 4.50 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఈ సీజన్లో అన్ని పంటలు కలిపి 3.29 లక్షల ఎకరాలను సాగు చేస్తారని, ఇందులో 2.98 లక్షల ఎకరాల్లో వరిని సాగు చేస్తారని ఆఫీసర్లు అంచనా వేశారు. ఇప్పటివరకూ జిల్లాలో 2.88 లక్షల ఎకరాల్లో నాట్లు వేయగా, మరో వెయ్యికి పైగా ఎకరాల్లో వెదజల్లుడు పద్ధతిలో విత్తనాలు వేశారు. మిగిలిన ఎకరాల్లో నాట్లు వేయడానికి అవసరమైన నారు రెడీగా ఉంది. ఈ సీజన్లో అన్ని పంటలు కలిపి 21,150 ఎకరాలో సాగు చేస్తారని, ఆఫీసర్లు అంచనా వేసినా ఇప్పటివరకూ కేవలం 551 ఎకరాల్లో సాగు చేశారు. ఈ సీజన్లో మొక్కజొన్న, జొన్న, సెసర్లు, ఉలవలు సాగు చేసుకునే అవకాశముంది. అయితే యాదాద్రి జిల్లాలో కోతుల బెడద ఎక్కువగా ఉంది. అటవీ ప్రాంతం తక్కువగా ఉండడం వల్ల ఇవి పంట పొలాలపై పడుతున్నాయి. పప్పు దినుసులు పండిస్తే చాలు వాటి పంట పండినట్టే. పల్లి సహా పప్పుల పంటలను పీకి పారేస్తున్నాయి. దీంతో ఆ పంటల జోలికి వెళ్లడాన్ని రైతులు తగ్గించారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి నల్గొండ జిల్లాలో రికార్డ్ స్థాయిలో వరి సాగవుతుంది. వానాకాలం కొంత ఆలస్యం అయిన చెరువులు, కుంటలు నిండుగా ఉండడంతో పాటు జిల్లా రైతాంగానికి సాగు నీరందించే నాగార్జున సాగర్, మూసీ, ఎస్సారెస్పీ ప్రాజెక్టులు సైతం నిండుగా ఉండడంతో గత సీజన్ కంటే ఈ సీజన్ లో 95,458ఎకరాల్లో పెరిగింది. ఇప్పటికే వరి సాగు చివరి దశకు చేరుకోగా మరో వారం రోజుల పాటు నాట్లు కొనసాగే అవకాశం ఉండగా మరో 80 వేల ఎకరాలలో వరి సాగు పెరిగే అవకాశాలు ఉన్నాయి.

# అభ్యర్థులపై తర్జన భర్జన

అదిలాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చింది. ప్రత్యేక రాష్ట్రంలో తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సీఎంగా రేవంత్రెడ్డి, 11 మంది మంత్రులు ప్రమాణం చేశారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రుణ మాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ తదితర పథకాలతో చాలా మంది లబ్ధి పొందుతున్నారు. ఉద్యోగ నియామకాల ప్రక్రియ కూడా కొనసాగుతోంది. జనవరి 26 నుంచి నాలుగు కొత్త పథకాలు కూడా అమలులోకి రానున్నాయి. ప్రభుత్వంపై పెద్దగా వ్యతిరేకత లేకపోయిన త్వరలో జరిగి ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థుల ఎంపికకు తర్జనభర్జనపడుతోంది. ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీతోపాటు రెండు టీచర్ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు ముహూర్తం ముంచుకొస్తోంది. మార్చి 31 నాటికి మూడు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. దీంతో బీజేపీ ఇప్పటికే అభ్యర్థులను ఖరారు చేసింది. కాంగ్రెస్ మాత్రం ఏటూ తేల్చుకోలేకపోతోంది. ప్రస్తుతం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా జీవన్రెడ్డి ఉన్నారు. ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాడాద్, మెదక్ జిల్లాల గ్రాడ్యుయెట్ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల నుంచి లోక్సభ ఎన్నికల్లో నిజామాబాద్ నంచి పోటీ చేసి ఓడిపోయారు. జగిత్యాలలో జీవన్రెడ్డిపై గెలిచిన సంజయ్కుమార్ కాంగ్రెస్లో చేరారు. దీంతో జగిత్యాలలో ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి ఎమ్మెల్సీ టికెట్ యువ నేతకు ఇవ్వాలని కాంగ్రెస్ భావిస్తోంది. కొత్త అభ్యర్థి ఎంపిక కోసం కసరత్తు చేస్తోంది. ఇక ఆశావహులు ఎవరికివారు ప్రయత్నాలు చేస్తున్నారు. కొన్ని విద్యాసంస్థల యజమానులు కూడా గట్టి ప్రయత్నాల్లోనే ఉన్నారు. ఇక టీచర్స్ నియోజకవర్గాల ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపైనా కాంగ్రెస్ పార్టీ ఎటూ తేల్చుకోలేకపోతోంది. ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానం ఖమ్మం, నల్గొండ, వరంగల్ కాగా, ప్రస్తుతం ఇక్కడి నుంచి కమ్యూనిస్టు పార్టీకి చెందిన నర్సిరెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నారు. ఇక కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కోసం పోటీపైనా ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్కు సన్నిహితంగా ఉండే ఉపాధ్యాయ సంఘం తరపున ఎవరినైనా నిలపాలని ఆలోచన చేస్తున్నారు. ఒక పట్టభద్రుల స్థానంపై దృష్టిపెడితే చాలన్న భావనలో కాంగ్రెస్ ఉంది. టీచర్స్ ఎమ్మెల్సీకి పోటీ చేయడానికి చాలా మంది ఉత్సాహం చూపుతున్నారు. ఉపాధ్యాయ సంఘం నేతలు ఇప్పటికే ప్రచారం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో బలమైన అభ్యర్థికి మద్దతు ఇస్తే బాగుంటుందన్న ఆలోచనలో హస్తం పార్టీ ఉంది. ఇలా అయితే ఓడిపోయినా నష్టం ఉండదని భావిస్తోంది. అందుకే పట్టభద్రుల స్థానంపైనే ఎక్కువగా ఫోకస్ పెట్టింది. కాంగ్రెస్పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయం లోనూ అభ్యర్థుల ప్రకటనలో జాప్యం చేసింది. ఈ కారణంగా కొన్ని స్థానాల్లో ఓడిపోయింది. ఇతర పార్టీల నుంచి వచ్చేవారి కోసం ఎదురు చూడడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఇప్పుడు అధికారంలో ఉన్నా? ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంలో జాప్యం చేస్తోంది. ఈ జాప్యం కూడా గెలుపుపై ప్రభావం చూపుతుందని విశ్లేషకులు అంటున్నారు.

# అర్మూర్ పసుపుకు జీఐ ట్యాగ్...

నిజామాబాద్: నిజామాబాద్ జిల్లా.. పసుపు పంటకు మారు పేరు. ముఖ్యంగా ఆర్మూర్ ప్రాంతంలో పసుపు పంట చాలా ఫేమస్. ఇక్కడే సాగుచేసే పసుపునకు భౌగోళిక గుర్తింపు సాధించే దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయి. తాజాగా శాస్త్రవేత్తల బృందం క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసింది. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ఏరియాలో పండే పసుపునకు భౌగోళిక గుర్తింపు సాధించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆర్మూర్ పసుపునకు భౌగోళిక గుర్తింపు కోసం శాస్త్రవేత్తల బృందం క్షేత్ర స్థాయిలో అధ్యయనం నిర్వహించింది. ఆర్మూరు ప్రాంతంలో చాలా ఏళ్లుగా రైతులు పసుపు సాగు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో పసుపు ప్రధాన పంటగా ఉంది. అంతేకాదు.. అనేక ప్రత్యేకతలు ఇక్కడ పండే పసుపు సొంతం. ఎంతో విశిష్టత కలిగిన ఆర్మూరు పసుపు రకానికి జీఐ ట్యాగ్ కోసం.. నాబార్డు సహకారంతో శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో పర్యటించారు. సైంటిస్టుల బృందానికి కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాలయం నుంచి.. ఆర్మూర్ పసుపు ప్రాజెక్ట్ ప్రధాన పరిశోధకులుగా ఉన్న సైదయ్య నేతృత్వం వహించారు. శాస్త్రవేత్తలు బి మహేందర్, పి శ్రీనివాస్, నాబార్డ్ డీడీఎం ప్రవీణ్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లారు. ఆర్మూరు పసుపునకు జీఐ ట్యాగ్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవసరమైన సమాచారాన్ని శాస్త్రవేత్తలు సేకరించారు. వాతావరణ పరిస్థితులు, నేల లక్షణాలు, ఆర్మూర్ పసుపు సాగు చరిత్ర, ప్రత్యేక లక్షణాలు, డాక్యుమెంటరీ ఆధారాలు, ఇతర అంశాలపై వివరాలు సేకరించారు. ఈ ప్రాంతంలో పసుపు పండించే చేలను సందర్శించారు. సాగుచేస్తున్న పసుపు రకాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారుఇక్కడి పసుపునకు భౌగోళిక గుర్తింపు వస్తే.. ఎగుమతులు పెరుగుతాయని సైంటిస్టులు చెబుతున్నారు. ఈ రకానికి మార్కెటింగ్ అవకాశాలు పెరుగుతాయని, అధిక ధరలు లభిస్తాయని అంటున్నారు. త్వరలోనే పసుపు డీఎన్ఏ ప్రొఫైలింగ్, నమునాలను పరిశీలించి అధ్యయనం చేయనున్నట్టు శాస్త్రవేత్తలు వెల్లడించారు. భౌగోళిక గుర్తింపు కోసం చెన్నైలో ప్రధాన కార్యాలయం ఉన్న మేధో సంపత్తి హక్కుల కేంద్రానికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

# కాళేశ్వరం ఆలయంలో అపచారం

కరీంనగర్: తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయంలో అపచారం జరిగింది. సాధారణంగా భక్తులు గర్భగుడి వరకు వెళ్లి లోపల ఉన్న స్వామివారిని దర్శించు కుంటుంటారు. గర్భగుడిలోకి వెళ్లాలంటే ప్రత్యేక ఆచారాలు, వ్యవహారాలు ఉంటాయి. పైగా.. ఆలయంలో ఫొటోలు, వీడియోలు కూడా తీయనివ్వరు. అలాంటిది కాళేశ్వరంలోని ముక్తేశ్వర ఆలయంలో పెద్ద పెద్ద కెమెరాలతో ఏకంగా ఓ ప్రైవేటు ఆల్బమ్ను షూట్ చేశారు. అదికూడా గర్భగుడిలో. ఇందుకోసం.. దర్శనానికి వచ్చిన భక్తులను బయటే నిలిపేసి.. గుడి తలుపులు మూసేయటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై భక్తుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తులను ఆపేసి మరీ.. ఆలయ గర్భగుడిలో ఓ ప్రైవేటు ఆల్బమ్ చిత్రీకరిస్తుండటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత అపచారం జరుగుతున్నా దేవాదాయ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై మండి పడుతున్నారు. ఆలయ పవిత్రతను అధికారులు దెబ్బతీశా రంటూ తిట్టిపోస్తున్నారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ వాళ్లు తీస్తున్న ఆల్బమ్ ఆధ్యాత్మికమైనదే అయినా.. కాళేశ్వర ఆలయ ప్రాముఖ్యతను చాటిపెట్టే పాటో, డాక్యుమెంటరీనో అయినా.. భక్తులు దర్శించుకునే సమయంలో తీయటమేంటని ప్రశ్నిస్తున్నారు. భక్తుల రద్దీ లేని రోజుల్లోనో, గుడి మూసేసిన తర్వాత సాయంత్రం సమయంలోనో షూటింగ్ తీసుకోవచ్చు కదా అని రకరకాల కామెంట్లు చేస్తున్నారు. మరి.. ఈ షూటింగ్ ఆలయ అధికారుల పర్మిషన్ తీసుకుని చేస్తున్నారా.. లేదా సిబ్బంది పెత్తనంతో జరిగిందా అన్న అనుమానాలు కూడా తలెత్తుతున్నాయి. మరి ఈ ఘటనపై అధికారులు ఎలా స్పందిస్తారన్నది వేచి చూడాలి. అయితే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వర పుణ్యక్షేత్రం.. త్రిలింగాల్లో ద్రాక్షారామం, శ్రీశైలం తర్వాత ముక్తేశ్వర ఆలయం ఒక్కటి. ఈ ఆలయంలో ఒకే వేదికపై రెండు శివలింగాలు ప్రతిష్ఠించబడి ఉండటం ప్రత్యేకత. ఒక శివలింగానికి కాళేశ్వరుడు అని, రెండో లింగానికి ముక్తేశ్వరుడు అని పేర్లు ఉన్నాయి. ఈ ఆలయానికి పిరమిడ్ ఆకారంలో శిఖరం నిర్మించబడి ఉండేది. ఈ ఆలయానికి ఉత్తరంగా మరొక చిన్న గుడి ఉండేది. అందులో అన్నపూర్ణ దేవి ప్రతిమ ఉండేది. ఇప్పటికీ ఈ ఆలయంలో గణపతి, మత్స్యావతారం, చతుర్ముఖలింగం, సూర్య, విష్ణు, నంది మొదలైన విగ్రహాలు ఉన్నాయి. విద్యానాథుడు ఈ పుణ్యక్షేత్రాన్ని త్రిలింగ దేశానికి ఒక సరిహద్దుగా కీర్తించాడు.

# చరిత్ర సృష్టించిన పాక్ బౌలర్ నోమన్ అలీ..

## స్పిన్నర్ పేరిట అరుదైన రికార్డు!

**ముల్తాన్‌లో వెస్టిండీస్‌తో పాకిస్థాన్ రెండో టెస్టు హ్యాట్రిక్ సాధించిన తొలి స్పిన్నర్‌గా నోమన్ అలీ రికార్డు**

**ఇప్పటివరకు పాక్ తరఫున ఏ స్పిన్నర్ ఈ ఫీట్‌ను సాధించని వైనం**

ముల్తాన్‌లో వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో పాకిస్థాన్ స్పిన్నర్ నోమన్ అలీ చరిత్ర సృష్టించాడు. హ్యాట్రిక్ సాధించిన తొలి స్పిన్ బౌలర్‌గా నోమన్ అలీ రికార్డుకెక్కాడు. పాక్ 1952లో తొలి టెస్టు మ్యాచ్ ఆడినప్పటి నుంచి ఇప్పటివరకు ఆ జట్టు తరఫున ఇలా హ్యాట్రిక్ వికెట్లు తీసిన స్పిన్నర్ లేరు.

నోమన్ అలీ వరుసగా మూడు బంతుల్లో జస్టిన్ గ్రీవ్స్, టెవిన్ ఇమ్లాచ్, కెవిన్ సింక్లెయిర్‌ల వికెట్లను పడగొట్టాడు. ఇక టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన పర్యాటక జట్టును నోమన్ అలీ బెంబేలెత్తించాడు. దాంతో కేవలం 38 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి విండీస్ పీకలలోతు కష్టాల్లో పడింది.




అయితే, మరోసారి వెస్టిండీస్ టైలెండర్లు ఆ జట్టును ఆదుకున్నారు. గుడాకేశ్ మోతీ హాఫ్ సెంచరీ (55) చేయడంతో పాటు కీమర్ రోచ్ 25, వారికెన్ 36 పరుగులతో రాణించారు. దీంతో కరేబియన్ జట్టు 163 రన్స్ చేసి ఆలౌట్ అయింది. నోమన్ అలీ మొత్తం 6 వికెట్లు తీసి విండీస్ ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చాడు. అలాగే సాజిద్ ఖాన్ 2 వికెట్లు తీస్తే... కాషిఫ్ అలీ, అబ్రార్ చెరో వికెట్ పడగొట్టారు.

# టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్ 2024..

## కెప్టెన్‌గా రోహిత్ శర్మ

గతేడాది అంతర్జాతీయ టీ20ల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన 11 మంది క్రికెటర్లతో కూడిన జట్టును ఐసీసీ తాజాగా ప్రకటించింది. దీనికి కెప్టెన్‌గా భారత జట్టు సారథి రోహిత్ శర్మ ను ఎంపిక చేయడం విశేషం.ఇక, ఈ జట్టులో భారత్ నుంచి మరో ముగ్గురు ఆటగాళ్లకూ చోటు దక్కింది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా, ఆల్‌రౌండర్ హర్దిక్ పాండ్య, లెఫ్ట్‌-ఆర్మ్ సీమర్ అర్షదీప్ సింగ్ ఈ జాబితా లో ఉన్నారు.

గతేడాది టీ20ల్లో రోహిత్ శర్మ అటు సారథిగా.. ఇటు బ్యాట్స్‌మన్‌గా మెరుగైన ప్రదర్శన చేశాడు. 11 మ్యాచ్‌ల్లో 42 సగటుతో 378 పరుగులు సాధించాడు. 2024లో జరిగిన పొట్టి కప్పు మెగా సమరంలో టీమ్‌ఇండియా విశ్వవిజేతగా అవతరించడంలో రోహిత్ కీలక పాత్ర పోషించాడు. ఆ టోర్నీలో మూడు అర్ధశతకాలతో పాటు సూపర్ 8 దశలో ఆస్ట్రేలియాపై 92 పరుగులతో అదరగొట్టాడు.

ఇక, సీనియర్ పేసర్ బుమ్రా అద్భుతంగా రాణించాడు. గతేడాది 8 మ్యాచ్‌ల్లో 15 వికెట్లు తీసి.. ప్రత్యర్థి జట్లకు చుక్కలు చూపించాడు. యువ పేసర్ అర్షదీప్ సింగ్ 2024లో అత్యంత కీలకమైన వికెట్ టేకర్‌గా అవతరించాడు. 18 మ్యాచ్‌ల్లో 13.50 సగటుతో 36 వికెట్లు తీసి అదరగొట్టాడు. హార్దిక్ పాండ్య 17 మ్యాచ్‌ల్లో 16 వికెట్లు



తీయడంతో పాటు 352 పరుగులతో ఆల్‌రౌండర్లలో టాప్ ర్యాంకర్‌గా నిలిచాడు.

ఐసీసీ టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్ 2024 ఇదే..

రోహిత్ శర్మ (కెప్టెన్‌బీ భారత్), ట్రావిస్ హెడ్ (ఆస్ట్రేలియా), ఫిల్ సాల్ట్ (ఇంగ్లాండ్), బాబర్ అజామ్ (పాకిస్థాన్), నికోలస్ పూరన్ (వికెట్ కీపర్‌బీ వెస్టిండీస్), సికందర్ రజా (జింబాబ్వే), హార్దిక్ పాండ్య (భారత్), రషీద్ ఖాన్ (అఫ్గానిస్థాన్), వానిందు హసరంగ (శ్రీలంక), జస్ప్రీత్ బుమ్రా (భారత్), అర్షదీప్ సింగ్ (భారత్)

# అప్పుడు క్రికెట్‌ను వదిలేశా.. ఆటే నన్ను వదలట్లేదు: వరుణ్ చక్రవర్తి

ఇంగ్లండ్‌తో రెండో టీ20 కోసం భారత్ సమాయత్తమవుతోంది. చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా ఇవాళ మ్యాచ్ జరగనుంది. ముగ్గురు స్పిన్నర్లా? లేదా నలుగురు స్పిన్నర్లా? అనేది ఇంకా తేలాల్సిఉంది. టీమ్‌ఇండియాకు అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్ రూపంలో నాణ్యమైన స్పిన్ ఎటాకింగ్ ఉంది. ఇందులో సుందర్, అక్షర్ స్పిన్ ఆల్‌రౌండర్లు. బౌలింగ్‌తోపాటు బ్యాటింగ్ చేయగల సమర్థులు. సుందర్, వరుణ్ చక్రవర్తి లోకల్ ప్లేయర్లు కావడం కూడా భారత్‌కు కలిసొచ్చే అవకాశం ఉంది. అయితే, చెపాక్‌తో వరుణ్ కంటే సుందర్‌కే ఎక్కువ అనుబంధం ఉంది. అయితే ఒక దశలో క్రికెట్‌ను వదిలేశానని.. మళ్లీ ఇటు రాకూడదనుకున్నట్లు వరుణ్ వెల్లడించాడు. సెలక్షన్ ట్రైమ్‌లో ఆడిన అతడు కొన్నాళ్లు క్రికెట్‌కు విరామం ఇచ్చి ఇతర రంగాల్లోకి వెళ్లేందుకు ప్రయత్నించాడు. చివరికి మళ్లీ క్రికెట్‌నే కెరీర్‌గా ఎంచుకోవాల్సి వచ్చిందని తెలిపాడు. "నేను ఇక్కడ చాలా సెలక్షన్ మ్యాచ్‌లు ఆడాను. కానీ, ఒక్కసారి కూడా ఎంపిక కాలేదు. స్కూలింగ్ తర్వాత క్రికెట్ ఆడటం ఆపేశా. ఆర్కిటెక్చర్, మూవీ మేకింగ్.. ఇలా విభిన్నంగా ప్రయత్నించాలని భావించా. చివరికి మళ్లీ క్రికెట్‌నే కెరీర్‌గా ఎంచుకోవాల్సి వచ్చింది. అందుకే, నేను క్రికెట్‌ను వదిలేద్దామనుకున్నా.. ఆటే నన్ను వదలట్లేదని చెబుతా. మళ్లీ ఇక్కడికి రావడం చాలా ఆనందంగా ఉంది. భారత్ కోసం కుటుంబసభ్యుల మధ్య ఆడటం భలే సరదాగా ఉండనుంది. దానికోసం ఆత్రుతగా



ఎదురుచూస్తున్నా" అని వరుణ్ వ్యాఖ్యానించాడు.

ఇక్కడే ప్రారంభించా..: సుందర్

"చెపాక్‌లోనే నేను క్రికెట్ పాఠాలు నేర్చుకున్నా. ఇక్కడినుంచే ఆడటం ప్రారంభించా. మా నాన్న ఇక్కడే పక్క మైదానంలోనే ప్రాక్టీస్ చేసేవారు. మాక్ %దీ% అని పిలిచేవారు. ఇక్కడ జరిగే మ్యాచుల్లో ఆడే దిగ్గజ క్రికెటర్లను చూడాలని టికెట్ల కోసం మా నాన్నను చాలా వేధించేవాడిని (నవ్వుతూ). ఈ ప్లేస్ నాకెంతో స్పెషల్. ఇప్పుడు ఈ క్షణాలను ఆస్వాదిస్తున్నా" అని సుందర్ (%ాబఅఎవతీ%) తెలిపాడు. వరుణ్ చక్రవర్తి, సుందర్ ప్రత్యేకంగా సంభాషించిన వీడియోను బీసీసీఐ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది.

# ఫామ్ లోకి వచ్చేసిన గిల్.. సెంచరీతో వీరంగం.. కానీ..

టీమిండియా స్టార్ క్రికెటర్, శుభమన్ గిల్ ఎట్టకేలకు ఫామ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. రీసెంట్ గా ఆస్ట్రేలియా పర్యటనలో నిరాశపరిచిన అతడు.. ప్రస్తుతం రంజీ మ్యాచ్‌లో శతకంతో చెలరేగాడు.

కర్ణాటక - పంజాబ్ మధ్య జరుగుతోన్న మ్యాచ్ లో భాగంగా మూడో రోజు ఆటలో సెంచరీతో మెరిశాడు.

తొలి ఇన్నింగ్స్ లో నిరాశ

అయితే ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్ లో గిల్ నిరాశే ఎదురైంది. దీంతో మరోసారి అతడిపై విమర్శలు వచ్చాయి. తొలి ఇన్నింగ్స్‌లో ఎనిమిది బంతులు ఎదుర్కొన్న అతడు కేవలం నాలుగు పరుగులే చేసి ఔటయ్యాడు. కర్ణాటక పేసర్ అభిలాష్ శెట్టి బౌలింగ్‌లో క్రిష్ణన్ శ్రీజిత్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. గిల్‌తో పాటు మిగతా పంజాబ్ బ్యాటర్లు కూడా విఫలమవ్వడంతో తొలి ఇన్నింగ్స్‌లో 55 పరుగులకే పంజాబ్ జట్టు ఆలౌట్ అయింది. రెండో ఇన్నింగ్స్ లో సెంచరీ

అయితే ఈ క్రమంలోనే రెండో ఇన్నింగ్స్‌లో కష్టాల్లో ఉన్న జట్టును ఆదుకునేందుకు గిల్ విజృంభించాడు. 159 బంతుల్లో వంద పరుగుల మార్క్ ను టచ్ చేశాడు. 14 ఫోర్లు, 3 సిక్సలతో చెలరేగి ఆడాడు. మొత్తంగా 171 బంతుల్లో 102 పరుగులు సాధించాడు. కానీ మిగతా వాళ్ల నుంచి మాత్రం సహకారం అందలేదు. దీంతో



గిల్ పోరాటం వృథా అయింది. పంజాబ్ జట్టు 213 పరుగులకు ఆలౌట్ అయింది. కర్ణాటక చేతిలో ఇన్నింగ్స్ 207 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలైంది.

స్మరణ్ డబుల్ సెంచరీ

కర్ణాటక జట్టు తొలి ఇన్నింగ్స్ లో రవిచంద్రన్ స్మరణ్ (277 బంతుల్లో 203బీ 25 ఫోర్లు, 3 సిక్సలు) డబుల్ సెంచరీతో విజృంభించాడు.దీంతో ఆ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో ఏకంగా 475 పరుగులు చేసింది.

# అర్ష్‌దీప్ సూపర్ 'స్పెషల్'..

## ఆ ఇద్దరి కంటే బెస్ట్ బౌలర్: చోప్రా

ప్రపంచ పొట్టి క్రికెట్‌లో ఇప్పుడు మారుమోగిపోతున్న పేరు అర్ష్‌దీప్ సింగ్ . మరో మూడు వికెట్లు తీస్తే టీ20ల్లో అత్యంత వేగంగా వంద వికెట్ల మైలురాయిని చేరుకున్న బౌలర్‌గా అవతరిస్తాడు.

ఇంగ్లండ్‌తో సిరీస్‌లో మొదటి మ్యాచ్‌లోనే తన సత్తా ఏంటో చూపించాడు. ఇప్పుడు చెన్నై వేదికగా రెండో టీ20 జరగనుంది. కొత్త బంతితో ఆరంభంలోనే వికెట్లు తీసి ప్రత్యర్థిపై ఒత్తిడి తీసుకున్న అర్ష్‌దీప్‌పై భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత ఆకాశ్‌చోప్రా ప్రశంసల వర్షం కురిపించాడు. అర్ష్‌దీప్ బౌలింగ్‌లోని ప్రత్యేకతలు ఏంటో తనదైన శైలిలో విశ్లేషించాడు.

"అర్ష్‌దీప్ ఇప్పుడు 97 వికెట్లు పడగొట్టాడు. అత్యంత వేగంగా వంద వికెట్ల మైలురాయి వైపు పరిగెడుతున్నాడు. మరి అతడిలోని స్పెషల్ ఏంటి? ఇప్పుడు అందరిమదిలో మెదిలే అదే అతిపెద్ద ప్రశ్న. దీనికి నేను చెప్పే సమాధానం ఇదే. ఇప్పుడు భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాను గమనిస్తే.. అర్ష్‌దీప్ కాస్త ఎక్కువగానే పరుగులు ఇచ్చాడు. కానీ, చాలా వేగంగా మెరుగుపర్చుకుంటూ దూసుకొచ్చాడు. కీలకమైన వికెట్లూ తీశాడు. బంతిని ఇరువైపులా స్వింగ్ చేయడం అతడి ప్రత్యేకత. ఇంగ్లండ్‌తో తొలి మ్యాచ్‌లో అర్ష్ బౌలింగ్‌ను చూస్తే ఇట్టే అర్థమైపోతుంది. బౌన్స్ చేయడం అతడి మరో ప్రత్యేకత. నెమ్మదిగా సంధించి ఫలితం రాబడతాడు. బ్యాటర్లను తన ట్రాప్‌లో పడేలా చేయడం మరో స్పెషాలిటీ. తొలుత బంతిని బ్యాటర్లకు కాస్త దూరంగా విసురుతాడు. వెంటనే షాట్ కొట్టేలా ఊరించి వికెట్ తీస్తాడు. ఫిల్ సాల్ట్, బెన్ డకెట్ విషయంలో ఇదే జరిగింది. అర్ష్‌దీప్ బంతిని ఎటువైపైనా స్వింగ్ చేయగలడు. అతడి మోచేతి యాక్షన్ కూడా అద్భుతం" అని తెలిపాడు.

అభిషేక్ శర్మకు గాయం? సంజు శాంసన్‌తో ఓపెనింగ్ చేసేదెవరు?



ఫుల్‌ప్యాక్డ్ బౌలర్..

"అర్ష్‌దీప్ బౌలింగ్‌లో ఎన్నో వేరియషన్లు చూపిస్తాడు. అతడి బౌలింగ్‌ను అంచనా వేయడం చాలా కష్టం. ఎందుకంటే ఫీల్డింగ్‌ను ఒకవైపు పెట్టి.. బంతిని మరోలా సంధించగలడు. సాధారణంగా థర్డ్ మ్యాన్ దిశగా ఫీల్డర్‌ను పెడితే.. ఇన్‌స్వింగర్ వేస్తాడని ఎవరైనా ఊహిస్తారు. కానీ, ఔట్ స్వింగర్ వేస్తాడు. అదే సమయంలో బౌన్సర్‌ను సమర్థంగా సంధిస్తాడు. ఇలా చేయడం ఇప్పుడు ఉన్న బౌలర్లలో చాలా తక్కువమందికే సాధ్యం. తన పేస్‌లో ఎక్కువ వేగం లేకపోయినా బౌన్స్‌తో బ్యాటర్లను అయోమయానికి గురిచేస్తాడు. అందుకే, అర్ష్‌దీప్ ఫుల్‌ప్యాక్డ్ బౌలర్. జస్‌ప్రీత్ బుమ్రా ఇందుకు భిన్నం. అతడితో పోల్చకూడదు. నేను కేవలం ఎడమ చేతివాటం పేసర్ల గురించే చెబుతున్నా. ప్రస్తుత తరంలో షహీన్ షా అఫ్రిది, మిచెల్ స్టార్క్‌తో పోలిస్తే టీ20ల్లో అర్ష్‌దీప్ సింగ్ అత్యుత్తమ బౌలర్. ఇందులో ఎలాంటి అనుమానం లేదు"అని ఆకాశ్ చోప్రా వెల్లడించాడు.

# ఆ ముగ్గురిలో ఎవరు లేకున్నా..

## టీమ్‌ఇండియాలో నాయకత్వ శూన్యత: అశ్విన్

ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ మొదలు కానుంది. భారత జట్టును రోహిత్ శర్మ నడిపిస్తాడు. అతడికి డిప్యూటీగా యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్‌ను బీసీసీఐ మేనేజ్‌మెంట్ నియమించింది.

పాతికేళ్ల గిల్ ప్రస్తుతం ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్‌గా ఉన్న సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా గతేడాది జింబాబ్వేతో ఐదు టీ20ల సిరీస్‌కు సారథిగా వ్యవహరించాడు. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీ వంటి ఐసీసీ టోర్నీలో రోహిత్ శర్మకు గాయమైతే టీమ్‌ఇండియాలో నాయకత్వ శూన్యత వచ్చే ప్రమాదం లేకపోలేదని మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ వ్యాఖ్యానించాడు. "భవిష్యత్తులో భారీ బాధ్యతలను పూరించాల్సిన పరిస్థితి ఉంది. ఈ విషయంలో నేను నిజాయితీగా ఓ మాట చెప్పాలనుకుంటున్నా. ఒకవేళ రోహిత్ గాయపడితే.. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌ను శుభ్‌మన్ గిల్ నడిపించాల్సి ఉంటుంది. ఆ విషయంలో నేను కాస్త ఆందోళన చెందుతానని చెబుతున్నా. అతడు గుజరాత్ టైటాన్స్‌కు సారథిగా ఉన్నాడు. యువకుడిగా ఉన్నప్పుడే కెప్టెన్సీ వైపు అడుగులు వేశాడు. కానీ, అండర్ -19 ప్రపంచకప్‌లో గిల్ నాయకత్వం వహించలేదు. పృథ్వీ షా జట్టును నడిపించాడు. అదంతా ముగిసిపోయిన చరిత్ర. ఇప్పుడు భవిష్యత్తు గురించే మాట్లాడుకోవాలి. ఎందుకంటే ఇది అర్థవంతమైన చర్చనీయాంశమని నేను భావిస్తున్నా. అసంబద్ధమని అనుకోవడం లేదు. రాబోయే కాలంలో నాయకత్వ కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. రోహిత్, విరాట్, బుమ్రాలో ఎవరో ఒకరు లేకపోతే.. భారత్‌కు కెప్టెన్‌గా ఎవరు ఉంటారనేది అతి పెద్ద ప్రశ్న" అని అశ్విన్



తెలిపాడు.

వారిని దగ్గర నుంచి గమనించా..

"ప్రస్తుత తరం క్రికెటర్లను నేను చాలా దగ్గరగా గమనించా. వారందరూ నేర్చుకొనే క్రమంలోనే ఉన్నారు. వారికి నాయకత్వానికి సంబంధించిన ప్రాథమిక అంశాలను నేర్పించాల్సిన అవసరం ఉంది. రిషభ్ పంత్ వీరిలో కాస్త బెటర్ అనిపిస్తాడు. కానీ, మేనేజ్‌మెంట్ దృష్టిలో లేనట్లుంది. శుభ్‌మన్ గిల్ ఈ రేసులో దూసుకొచ్చాడు. కానీ, అతడు ఇంకా నేర్చుకోవాలి. జట్టు అంతర్గత అభిప్రాయం మేరకు గిల్‌కు డిప్యూటీగా ఛాన్స్ ఇచ్చి ఉండొచ్చు. ఇక్కడ ప్రతి అంశాన్ని విడదీసి చెప్పలేను. భవిష్యత్తు సారథ్యం దృష్ట్యా గిల్‌ను ప్రయత్నించి ఉండొచ్చని భావిస్తున్నా"అని అశ్విన్ వ్యాఖ్యానించాడు.

# రోహిత్ కోసం త్యాగం చేసిన 17 ఏళ్ల క్రికెటర్

అదీనూ టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కోసం.

త్యాగం చేసింది ఎవరంటే

రంజీ ట్రోఫీలో భాగంగా జమ్మూకశ్మీర్- ముంబయి మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ముంబయి జట్టు తరఫున ఓపెనర్ గా కెప్టెన్ రోహిత్ శర్మ బరిలోకి దిగాడు. అతడితో పాటు భారత యంగ్ బ్యాటర్ యశస్వి జైస్వాల్ ఈ జట్టుకే ప్రాతినిధ్యం వహించాడు. రహానె కెప్టెన్సీలో వీరిద్దరు బరిలోకి దిగారు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో వీరిద్దరూ రాణించలేకపోయినప్పటికీ రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం పర్వాలేదనిపించారు. ఈ క్రమంలోనే రోహిత్ కోసం తన ఓపెనింగ్ స్థానాన్ని 17 ఏళ్ల దేశవాళీ క్రికెటర్ ఆయుష్ వదులుకోవాల్సి వచ్చింది. దీంతో బెంచ్‌కే పరిమితమయ్యాడు. అయితే తాజాగా ఈ విషయంపై మాట్లాడిన ఆయుష్.. రోహిత్ కోసం ఇష్టంతోనే స్థానం వదులుకున్నట్లు తెలిపాడు. ఎన్నో విషయాను నేర్చుకుని...

"రోహిత్ శర్మ ఆటను చూస్తూ పెరిగాను. టీవీల్లో అతడి బ్యాటింగ్ ఎంజాయ్ చూశా. ఇప్పుడు డ్రెస్సింగ్ రూమ్‌ను షేర్ చేసుకున్నాడు. ఇది చాలా ఆనందంగా ఉంది. నా మెంటార్ తో ఉండటం ఓ ప్రత్యేకమైన అనుభూతి. ఎన్నో విషయాలను నేర్చుకుని ముందుకు



వెళ్తాను" అని ఆయుష్ అన్నాడు.

ఆయుష్ కెరీర్ రికార్డ్స్

ఆయుష్ కెరీర్ లో ఇప్పటి వరకు 6 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లను ఆడాడు. గతేడాది అక్టోబర్ లో ముంబయి జట్టు తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్ లోకి అరంగేట్రం చేశాడు. రెండు శతకాలు, ఓ అర్థ శతకం, ఓ ట్రిపుల్ సెంచరీ కూడా ఉన్నాయి. విజయ్ హజారే ట్రోఫీలో 135.50 స్ట్రైక్ రేట్ తో, 65.42 యావరేజ్ తో 458 పరుగులు చేశాడు.

# ఆర్సీబీకి భారీ ఎదురుదెబ్బ.. స్టార్ ఆల్ రౌండర్ దూరం!!

డబ్ల్యూపీఎల్-2025 సీజన్ ఆరంభానికి ముందు ఆర్సీబీ జట్టుకు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ ఆల్‌రౌండర్, న్యూజిలాండ్ కెప్టెన్ సోఫీ డివైన్ ఈ కొత్త సీజన్ మొత్తానికి దూరం కానున్నట్లు తెలిసింది. సీజన్ లోని అన్ని మ్యాచ్ లకు ఆమె దూరం కానున్నట్లు సమాచారం అందింది. ఈ విషయాన్ని న్యూజిలాండ్ క్రికెట్ తెలిపింది.సోఫీ కొంతకాలం పాటు డొమెస్టిక్ క్రికెట్ కు దూరం అవ్వనున్నట్లు పేర్కొంది. అయితే సోఫీ ఎందుకు ఈ నిర్ణయం తీసుకుందో స్పష్టత ఇవ్వలేదు. "ఆటగాళ్ల శ్రేయస్సు మాకు చాలా ముఖ్యం. న్యూజిలాండ్ క్రికెట్ ప్లేయర్స్ అసోసియేషన్, అలాగే మా హై పెర్ఫార్మెన్స్ యూనిట్ స్టాఫ్ నుంచి సోఫీకి ఎప్పుడూ మద్దతు ఉంటుంది. ఆమె సరైన నిర్ణయమే తీసుకుందని మేమంతా భావిస్తున్నాం. సోఫీకి ఇప్పుడు ఎక్కువ విశ్రాంతి లభిస్తుంది. దీంతో ఆమె ప్రొఫెషనల్ క్రికెట్ కు ఫిట్‌గా తిరిగొస్తుంది."అని న్యూజిలాండ్‌స్టేట్ మెంట్ లో వెల్లడించింది.

ఆర్సీబీకి గట్టి ఎదురుదెబ్బ

సోఫీ తీసుకున్న తాజా నిర్ణయం ఆర్సీబీకి గట్టి ఎదురుదెబ్బే. ఆమె గతేడాది డబ్ల్యూపీఎల్ టైటిల్ ను ఆర్సీబీ సాధించడంలో కీలక పాత్ర పోషించింది. 2024 డబ్ల్యూపీఎల్ సీజన్‌లో 10 మ్యాచ్‌లు ఆడిన డివైన్.. 136 పరుగులు చేసి ఆరు వికెట్లు తీసింది. దీంతో ఆమెను బెంగళూరు జట్టు ఈ ఏడాది సీజన్ కోసం రిటైన్ చేసుకుంది. డబ్ల్యూపీఎల్ మూడో సీజన్ ఫిబ్రవరి 14 నుంచి మొదలు కానుంది. తొలి మ్యాచ్ బరోడా వేదికగా గుజరాత్ జెయింట్స్ - డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ మధ్య జరగనుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**